


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 1 ఆగస్టు 2025 పేజీలు 11


## దోమల కట్టడిపై
# జిహెచ్ఎంసి ఫోకస్

- నగరంలో ముమ్మరంగా యాంటి లార్వా ఆపరేషన్లు
- దోమల నిర్మూలన కార్యక్రమాలను పర్యవేక్షణ చేస్తున్న కమిషనర్
- సత్ఫలితాలను ఇస్తున్న బల్దియా చర్యలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):బల్దియా కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు నగర ప్రజలను దోమల బాధ నుండి రక్షించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ముమ్మరంగా యాంటీ లార్వా ఆపరేషన్ల ఫోకస్ పెట్టింది ఒక్క జులై నెలలో 15, 500 కు పైగా కాలనీలల్లో దోమల నివారణకు యాంటి లార్వా ఆపరేషన్ లు చేపట్టింది. అంతేకాకుండా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సంబంధిత కరపత్రాలను ఇంటింటికి వెళ్లి జిహెచ్ఎంసి పంపిణీ చేస్తుంది.యాంటి లార్వా ఆపరేషన్ లలో వేలాది మంది సిబ్బంది పాల్గొంటుండగా ఇప్పటివరకు మిగతా 2లో



## వరద నీటి కాలువ పనులను
# వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : వరద నీటి కాలువ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికా రులకు సూచించారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారం భమైన నేపథ్యంలో వరద నీటి కాలువ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు .ప్రతి కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయం గా ముందుకు వెళ్తున్నాం అని, సంక్షేమం, అభివృ ద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవ ంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సునీత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో
# పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

- అక్రమ మద్యం బాటిళ్లు, గ్యాస్ సిలిండర్లు పట్టివేత, పలువురిపై కేసులు
- మీడియా సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి వెల్లడి



కొంపల్లి, మేజర్న్యూస్ః సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్. కోటిరెడ్డి పర్యవేక్షణలో గురువారం సాయంత్రం పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలోని మల్లన్నకాలనీ, షామీర్పేట్ మండలం దేవరయంజాల్ తదితర ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ మేరకు కండ్లకోయలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో మిగతా 2లో



## మొసళ్లను కట్టడి చేసే విధంగా
# ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తక్షణమే మూసి పరివాహక ప్రాంతాల్లో సంచరిస్తున్న మొసళ్లను కట్టడి చేసే విధంగా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి లోని చైతన్యపురి డివిజన్ ఫణగిరి కాలనీ ఆనుకొని ఉన్న మూసి నది ఒడ్డున ఉన్న శివాలయం వద్ద గత రెండు రోజుల క్రితం మొసలిని చూసిన స్థానికులు. మూసి నది ఒడ్డున సంచరించే నాలుగు కుక్కల్ని నీళ్లలోకి ఈడ్చికెల్లిందని ,భయాందోళన గురై స్థానిక చైతన్యపురి పోలీసులకు మిగతా 2లో

## ఘనంగా సికింద్రాబాద్ ఐ.ఓ.ఈ. జనరల్ సెక్షన్ హెడ్ డా. కె. శశాంక్ పదవీ విరమణ కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ ఐ.ఓ.ఈ. జనరల్ సెక్షన్ హెడ్‌గా విధులు నిర్వహిస్తున్న డా. కె. శశాంక్ గురువారం పదవీ విరమణ గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రిటైర్‌మెంట్ కార్యక్రమంలో సహా ఉద్యోగులు, బోర్డు కార్యదర్శి పుల్లయ్య,సిబ్బందితోసహా సుమారు 300 మంది కిపైగా సభ్యులు పాల్గొని శశాంక్‌కు పుష్పగుచ్ఛం అందజేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మాసబ్‌ట్యాంక్,రామంతాపూర్, వనపర్తి,ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉమెన్ సూర్యాపేట్‌నుంచికూడ ప్రిన్సిపాల్స్ ,సిబ్బంది హాజరయ్యారు. టి-పిఏఎల్‌ఏ వ్యవస్థాపకులు,పోస్ట్‌లాన్ సలహాదారు,పి.ఏ.ఎల్.ఏ.-6 జోనల్ సెక్రెటరి (1996),బోర్డుకు చెందిన డిప్యూటీ సెక్రెటరిలు ప్రత్యేకంగా శశాంక్ విధి నిర్వహణకు తనకు అప్పగించిన విధులను ఏవిధంగా దిగ్విజయంగా నిర్వర్తించి, బోర్డులో మంచి పేరు,ప్రతిష్టలను సంపాదించుకున్నారని,పదవి విరమణ ప్రభుత్వ ఉద్యోగులందరికి తప్పని సరిఅని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారంతాకల్సి శశాంక్‌నుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పాలిటెక్నిక్ ఏస్సీ,ఏస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ (పోస్ట్‌లాన్) అధ్యక్షులు మీసాల సైదులు,సభ్యులు శ్యామ్‌రాజ్,వజ్రయ్య,జగన్,లలిత,,ఇందిరా తదితరులు ప్రత్యేకంగా శశాంక్‌నుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, పదవీ విరమణ శుభకాంక్షలు తెలియజేసి, శశాంక్ తనకు అప్పగించిన విధులకు ఏవిధంగా న్యాయం చేశారో,వారు గుర్తు చేశారు.

## బాలాంత్రపు వీరలక్ష్మి గానం మధురం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఘంటసాల గానసభ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది.భలే మంచి రోజు -శీర్షికన ఈ కార్యక్రమం జరిగింది.బాలాంత్రపు వీరలక్ష్మి పాడిన పాటలు మధురంగా సాగాయి.స్వర కోకిల బిరుదును ఈ కార్యక్రమంలో ఆమెకు ప్రదానం చేసారు. సత్యబాబు మల్లికార్జున్, రమేశ్, వెంకటేశ్వర్లు, కుల్లాయప్ప, రవి, కేవీ ప్రసాద్, రమణ పాటలను పాడారు. కే.శ్రీనివాసులు, కే.మోహన్‌రావు, హుస్సేన్, గీతారెడ్డి, రాము, దినేష్-సంస్థ ప్రతినిధులు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. సి.రామాంజనేయులు రాము, మల్లికార్జున, మురళీ అతిథులుగా హాజరయ్యారు.

## మియాపూర్ డివిజన్ ఎఫ్‌సిఐ,విడియా కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి,జీహెచ్ఎంసీ అధికారులు

హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ, విడియా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ శశిరేఖ,పలు శాఖల అధికారులతో, కాలనీ వాసులు స్థానిక నాయకులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణలో భాగంగా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కాలనీలో తలెత్తిన డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిశీలించామని అన్నారు. డ్రైనేజ్ సమస్యపై అధికారులతో చర్చించి నూతనంగా డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. డివిజన్ లో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. అంగన్వాడీ స్కూల్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి గారు,డి ఈ దుర్గా ప్రసాద్ గారు, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, సి ఓ లక్ష్మీ, ఎంటమాలజీ ఏ ఈ చిన్న



రమావత్, శానిటేషన్ ఎస్ ఆర్ పి మహేష్, ఎస్ ఎఫ్ లు, ఎఫ్సీఐ, వీడియో కాలనీల వాసులు సుప్రజా, ఉమా కిషన్, రవీందర్ రెడ్డి, సమ్మెట ప్రసాద్, మధుసూదన్ రెడ్డి,జ ఏం శంకర్,విజయ్, అనిల్, హైమద్ అలీ, యూనస్, చంద్రకళ, హరికృష్ణ జితేందర్ శర్మ, రామకృష్ణ,శ్రీనివాస్, కాలనీ వాసులు, పలు శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెట్విన్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సత్కారం



చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోస్టులలో పని చేసి పదవీ విరమణ చేస్తున్న వారిని సత్కరించారు. గురువారం పురానీ హవేలీలోని సెట్విన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు హాజరై సంస్థ లో పనిచేసి పదవి విరమణ చేస్తున్న సంస్థ సూపరింటెండెంట్ రాధాకృష్ణ, అసిస్టెంట్ ఇన్స్టక్టర్ రాజేశ్వరి లను సత్కరించారు. సందర్భంగా ఏం డి వేణుగోపాలరావు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు సంస్థకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, ట్రైనింగ్ ఇంచార్జి నవీన్ కుమార్, ఆసిఫ్ ఆలీ, చంద్రయ్య సంస్థలో పనిచేస్తున్న కోఆర్డినేటర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ క్షేత్రాధికారి ఆర్. నాగరాజుకు ఘన సన్మాన వీడ్కోలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 31 : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ క్షేత్రాధికారిగా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేసిన ఆర్. నాగరాజు కు తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ పాల్గొని ఆర్. నాగరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగరాజు భాషా, సంస్కృతి పరిరక్షణ, ప్రోత్సాహానికి చేసిన కృషి, నిబద్ధత శాఖకు ఎంతో విలువైనవని కొనియాడారు. వారి సేవలు, మార్గదర్శకత్వం ద్వారా పలు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని పేర్కొన్నారు . నాగరాజు అంకితభావం, అకుంఠిత దీక్షను కొనియాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో చూపిన చొరవ ఇతరులకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొంటూ నాగరాజు పదవీ విరమణ అనంతరం ఆరోగ్యకరమైన, ఆనందమయమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిహెచ్. రఘునందన్, డా. పి. విజయకుమార్, పి. నర్సింలు, రవికుమార్ , సాంస్కృతిక శాఖ, రవీంద్ర భారతి సిబ్బంది హాజరై నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

**మొదటి పేజి తరువాయి :**ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్డన్ అండ్ సెర్చ్ కు సంబంధించిన వివరాలను డీసీపీ ఎన్. కోటిరెడ్డి వెల్లడించారు. డీసీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సైబరాబాద్‌లోని సైనిక దళం, ఎస్ఓటీ, సీసీఎస్, ట్రాఫిక్ విభాగాలతో సహా మొత్తం 285 మంది పోలీసు అధికారులు పాల్గొన్నారని, మొత్తం 620 ఇళ్ళలో తనిఖీలు చేయగా 1884 మంది అనుమానిత వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. పలువురు స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, జార?ండ్, ఒరిస్సాలతో కలిపి మొత్తం 1884 మంది వ్యక్తుల సమాచారం సేకరించినట్లు డీసీపీ వెల్లడించారు. సరైన పత్రాలు లేని 35 బైక్‌లు, ఒక త్రీవీలర్, ఒక ఫోర్ వీలర్ వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఇద్దరు గంజాయి వినియోగదారుల అరెస్టు, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి 74.200 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం చేసుకున్నట్లు తెలిపారు. రెండు హుక్కా పాట్‌లు, 300 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని, అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న రెండు కేంద్రాలపై దాడులు నిర్వహించి 63 అక్రమ గ్యాస్ సిలిండర్లను, ఒక తూకం యంత్రం, ఒక రీఫిల్లర్ యంత్రం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ లో ఏడీసీపీ, ముగ్గురు ఏసీపీలు, 11 మంది ఇన్‌స్పెక్టర్లు, 46 మంది ఎస్సైలు, ఏఎస్సైలు, 223 మంది హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు మొత్తం 285 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నట్లు డీసీపీ కోటిరెడ్డి మీడియాకు తెలిపారు.

## మొసళ్లను కట్టడి చేసే విధంగా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :** సమాచారం ఇవ్వడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆ సంఘటన స్థలానికి అటవీశాఖ అధికారులు,స్థానిక నాయకులు కాలనీ వాసులచే పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు,దానిలో భాగంగా ఇటువైపు ఎవరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు .అలాగే చుట్టుపక్కల ప్రజలు కూడా తమ వంతు గా జాగ్రత్తలు పాటించాలని, పశువుల దాన కోసం గడ్డికోసే వారు కొన్ని రోజులు అటువైపు వెళ్లకుండా ఉండడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి శరత్ చంద్ర రెడ్డి ,చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి,కాలనీసభ్యులు కృష్ణారెడ్డి,అధ్యక్షులు అజయ్ ,ప్రభు ,శ్రీనివాస్ , రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల కట్టడిపై జిహెచ్ఎంసి ఫోకస్

**మొదటి పేజి తరువాయి :**34 లక్షల 45 వేల 357 ఇండ్లను రెండు మూడు సార్లు రిపీట్ గా తనిఖీ చేయగా లార్వా తో ప్రభావమైన ఇండ్లు 1.5 శాతం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అలాగే ఒక కోటి 10 లక్షల 35 వేల కంటైనర్ల ను తనిఖీ చేయగా 0.5 శాతం కంటైనర్లు ప్రభావితమైనట్లు నిర్ధారణ అయ్యింది. ఈ మాసంలో 1700 కు పైగా స్కూల్ లలో, 320 కు పైగా కళాశాలలో ఐ ఆర్ ఎస్ స్ప్రే పిల్లలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పకడ్బందీ ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న కార్యక్రమాలను కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్నారు. లోటుపాట్లను సమీక్షిస్తూ యాంటీ లార్వా ఆపరేషన్లు ప్రభావంతంగా చేపట్టేందుకు అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. బల్దియా క్రమం తప్పకుండా చేపడుతున్న చర్యలు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. గతం కంటే కీటక జనిత వ్యాధులు తక్కువ నమోదు అయ్యాయి.

## జనహిత యాత్ర విజయవంతం కావాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణలో నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర ప్రారంభంకానుందని, ఇందులో ప్రధానంగా ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు బీసీలకు న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టనున్నారని నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు. గురువారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



నర్సారెడ్డి భూపతిరెడ్డి జనహిత యాత్ర విజయవంతం కావాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దస్తగిర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆసుపత్రిలో పదవీ విరమణ కార్యక్రమం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిమ్స్ (నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆసుపత్రిలో గల ముఖ్యమైన విభాగాల్లో పలు దశాబ్దాల పాటు సేవలందించిన ఉద్యోగులు గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి భీరప్ప ఆధ్వర్యంలో ఆసుపత్రి మొదటి అంతస్తులోని లెర్నింగ్ సెంటర్‌లో ఘనంగా సత్కారం కార్యక్రమం నిర్వహించారు.పదవీ విరమణ పొందినవారిలో ప్రముఖ యూరాలజీ విభాగ సీనియర్ ప్రొఫెసర్ డా. సి. హెచ్. రాంరెడ్డి, సీనియర్ సెక్రటేరియల్ అసిస్టెంట్ నసీమ్ భాను, సీనియర్ ఎ.ఎన్.ఎమ్. వలియబీ షేక్ ఉన్నారు. వీరందరూ తమ విశిష్ట సేవల ద్వారా నిమ్స్ ప్రతిష్టను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ప్రొ. శాంతివీర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు దయాకర్, సుజాత, ఏ.ఎన్. జ్యోతి శైలజ, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్య గౌడ్, ఉద్యోగులు శ్రీనివాసులు, భరత్ భూషణ్, మార్తా రమేష్, శాంతి తదితరులు పాల్గొన్నారు.విభాగాల వారీగా ఉద్యోగుల సంఘ నాయకులు, సహచర ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా వీరిని సత్కరించారు.

## జయ ప్రసాద్ జయంతి సందర్భంగా అర్ధవంతమైన సేవా కార్యక్రమం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జయ ప్రసాద్ జయంతిని పురస్కరించుకుని, ఆయన కుమార్తె కె. దివ్య ఆధ్వర్యంలో నవ్య నిర్మాణ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమం లోకహితానికి ఉదాహరణగా నిలిచింది. ఈ సందర్భంగా బేగంపేట బ్లైండ్ స్కూల్ మరియు వెస్ట్ మారెడ్‌పల్లి అనాథాశ్రమం లలో కలిపి 100 మందికి ఆహార పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో నవ్య నిర్మాణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు స్వప్న తో పాటు సభ్యులు శ్రవణ్, శైలేష్, సాయికిరణ్, పరమేష్, ఆకాశ్, పునీత్, సన్నీ, బీజేపీ సీనియర్ నేత అనంత లక్ష్మి, శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రోత్సహించారు. ఈ సేవా కార్యక్రమం గౌరవార్థంగా, జయ ప్రసాద్ సేవా మార్గాన్ని తలచుకుంటూ, బాధ్యతాయుత సమాజ నిర్మాణంలో యువత పోషించాల్సిన పాత్రను ప్రదర్శించింది.

# జాతీయ రెగట్టాలో బీసీ గురుకుల విద్యార్థులకు పతకాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జాతీయ స్థాయి టి స్కాన్ యూత్ ఓపెన్ రెగట్టా పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. హైదరాబాద్‌లోని యాచ్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నిర్వహించిన ఈ పోటీల్లో ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ విభాగంలో చాంద్రాయణ గుట్ట గర్ల్స్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని జె. శిరీష వెండి పతకాన్ని, మునుగోడు బాయ్స్ స్కూల్‌కు చెందిన ఐదో తరగతి విద్యార్థి వి. హనుమంతు కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. కల్వకుర్తి గర్ల్స్ స్కూల్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థిని ఎం. అక్షర నాలుగో స్థానంలో నిలిచింది. ఈ విజయం సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, సంయుక్త కార్యదర్శి తిరుపతి విజేతలను అభినందించారు. బీసీ గురుకుల విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు చదువుతో పాటు విభిన్న రంగాల్లో శిక్షణ కల్పించడం జరుగుతుందని కార్యదర్శి సైదులు తెలిపారు. హుస్సేన్ సాగర్ వద్ద యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో బీసీ గురుకుల విద్యార్థులకు మూడు విడతలుగా శిక్షణ అందించామని, తాజాగా ముగిసిన మూడో విడత శిక్షణ (జూలై 1 నుంచి 20 వరకు) ఫలితంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ విద్యార్థుల ప్రతిభను దృష్టిలో ఉంచుకుని వారికి 2026లో జరిగే ఆసియన్ గేమ్స్, 2028లో జరిగే ఒలింపిక్స్‌కు అర్హులుగా తీర్చిదిద్దేందుకు మెరుగైన శిక్షణ, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఢిల్లీలో వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజా శ్రీనివాస్

- రిజర్వేషన్లతో బీసీలకు అవకాశాలు పెరుగుతాయి - 42 శాతం రిజర్వేషన్ ద్వారా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో పెరుగుదల

- ప్రత్యేకంగా వడ్డెరలు రాజకీయంగా ఎదిగేందుకు దోహదపడాతయి - ఢిల్లీలో ఎఐసిసి ఓబిసి చైర్మన్ డా. అనిల్ జైహింద్ అఖిల భారత

వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజా శ్రీనివాస్ వివరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బిసి) కు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అవకాశాలు మెరుగుపడతాయని , అత్యంత వెనుకబడిన వడ్డెర సామాజికవర్గ ప్రజలకు న్యాయం జరుగుతుందని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజా శ్రీనివాస్, ఎఐసిసి ఓబిసి డిపార్టుమెంట్ చైర్మన్ డా. అనిల్ జైహింద్ కు ఢిల్లీలో వివరించారు. రాజకీయ రంగంలో అత్యంత వెనుకబడిన వడ్డెర కులస్తులకు బిసి రిజర్వేషన్లు పెంచడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ అవకాశాలు వస్తాయని, వారు రాజకీయంగా ఎదిగేందుకు దోహదపడతుందని తెలిపారు. ఢిల్లీ లో ఏఐసీసీ కార్యాలయంలో గురువారం ఎఐసిసి ఓబిసి డిపార్టుమెంట్ చైర్మన్ డా. అనిల్ జైహింద్ తో గుంజా శ్రీనివాస్ భేటీ అయ్యారు. మరోవైపు తెలంగాణ బిసి రిజర్వేషన్ల బిల్లును సాధించుకునేందుకు ఆగస్టు 5, 6, 7 తేదీలలో ఢిల్లీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన పోరాటానికి వడ్డెర సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని శ్రీనివాస్ చెప్పారు. ఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగే బిసి రిజర్వేషన్ల పోరాటానికి తెలంగాణ తోపాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తీరాల్సిందేనని ఆయన అన్నారు. కేంద్రంలో ఓబిసిల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసేందుకు, ఓబిసిల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర బడ్జెట్ ప్రత్యేకంగా నిధులను కేటాయించేందుకు కృషి చేయాలని డా. అనిల్ జైహింద్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో ఇప్పటికే ఉపముఖ్యమంత్రిగా ఎస్.సి సామాజిక వర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క ఉండడం, టిపిసిసి అధ్యక్షులుగా బిసి సామాజిక వర్గానికి చెందిన బి. మహేష్ కుమార్ గౌడ్ ఉండడం సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన వివరించారు. బిసిల రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థగతంగా మరింత పటిష్టవంతం చేసేందుకు ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చర్యలు చేపట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ 'జనహిత' పాదయాత్ర ద్వారా కృషి చేస్తున్నారని డా. అనిల్ జైహింద్ కు గుంజ శ్రీనివాస్ వివరించారు.

IN THE COURT OF THE HON'BLE X-JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. NO. 1596 OF 2025
Between:-
1. Mrs. Sunitha Borra W/o. Late Dayanand Reddy Borra A/o. 68 yrs, R/o. 1-2-213/1, Gaganmahal, MCH Ward Lane, Domalguda, Himayathnagar, Hyderabad - 500029. 2. Dheeraj Reddy Borra S/o. Late Dayanand Reddy Borra, A/o. 45 yrs, R/o. 1-2-213/1, Gaganmahal, MCH Ward Lane, Domalguda, Himayath nagar, Hyderabad - 500029. 3. Abinav Reddy Borra S/o. Late Dayanand Reddy Borra, A/o. 39 yrs, R/o. 1-2-213/1, Gaganmahal, MCH Ward Lane, Domalguda, Himayathnagar, Hyderabad - 500029 .... Plaintiffs
And
1. The Tahsildar - Himayathnagar Mandal, Hyderabad.
2. All Concerned. .... Defendants
To
The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S. No. 1596 OF 2025 on the file of the HON'BLE COURT OF THE X-JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD, for the declaration of Legal Heirs of the deceased Dayanand Reddy Borra (Late). Please take notice that the above O.S. stands posted to 19.08.2025 for your appearance and in case of default to appear in person or through Counsel, the above suit will be heard and determined accordingly.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- ADAPA V SUBBARAYUDU
ADAPA LAKSHMIKANTAM
Finnlex Law LLP #403, 4th Floor
Aalto's A&M Trade Centre,
Himayat Nagar, Hyderabad-29
Ph. No.9908099555

## మార్కోలైన్స్‌కు 30.39 కోట్ల ఇన్ఫ్రా కాంట్రాక్టులు

ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్న మార్కోలైన్స్ పేమ్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ తాజాగా రూ 30.39 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల కాంట్రాక్టులు పొందడం గమనార్హం ఇవి దేశంలోనే వివిధ రాష్ట్రాల్లో జరుగనున్న కీలక ఇన్‌ఫ్రా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినవిగా ఉండడం సంస్థ స్థిరతను స్పష్టం చేస్తోంది ప్రధానంగా తెలంగాణలోని ఆర్మూర్ నుంచి ఆడ్లూరు యెల్లారెడ్డి వరకు జాతీయ రహదారి నెం 44పై కిలోమీటర్ 313.507 నుంచి 373.762 వరకు రోడ్డుల పునరుద్ధరణకు సంబంధించి రూ 3.41 కోట్ల విలువైన ప్రాజెక్టు కాంట్రాక్టు లభించింది దీనివల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి ఆయా ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది అంతేకాకుండా మహారాష్ట్రలోని పుణేలో రోడ్డు అభివృద్ధి పనుల కోసం రూ 14.28 కోట్ల విలువైన రెండు కీలక కాంట్రాక్టులను పొందినట్టు సంస్థ వెల్లడించింది ఇవి 2026 మే నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఇది అక్కడి రవాణా మౌలిక సదుపాయాల్లో భారీ మార్పును తీసుకురానుంది అదనంగా ముంబయిలోని మలాడ్ ప్రాంతంలో రూ 12.69 కోట్ల విలువైన పైలింగ్ ప్రాజెక్టు ద్వారా వెస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు మార్కోలైన్స్ కృషి చేయనుంది ఈ ప్రాజెక్టులు సంస్థకు ఉన్న సాంకేతిక నైపుణ్యం శ్రేణి అనుభవం నిర్వహణ సామర్థ్యం వంటి అంశాలను స్పష్టంగా సూచిస్తున్నాయి కంపెనీ చైర్మన్ సంజయ్ పటిల్ ప్రకారం ప్రస్తుతం సంస్థ వద్ద ఉన్న ఆర్డర్ బుక్ రూ 400 కోట్లకు పైగా ఉండటమే కాకుండా దేశవ్యాప్తంగా పట్టణ మౌలిక సదుపాయాలు హైవేలు రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో సంస్థ కీలక భాగస్వామిగా కొనసాగుతోందని పేర్కొన్నారు క్లయింట్ల విశ్వాసాన్ని చూరగొన్న మార్కోలైన్స్ సమర్థవంతమైన ప్రణాళికలు సమగ్ర పరిష్కారాలు కలగజేసే విధంగా తన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తోంది ఇది దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల రంగానికి మరింత దన్నుగా నిలిచే అవకాశముంది.

## ఫ్రెండ్‌షిప్ డే వేడుకలకు ముస్తాబైన వండర్‌లా

వండర్‌లాచీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి




హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : గత 25 ఏళ్ల నుంచి నడుస్తున్న దేశంలో అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చెయిన్ అయిన వండర్లా హాలి డేస్, ఈ సంవత్సరం తన ఫ్రెండ్‌షిప్ డే సెలబ్రేషన్స్ బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, భువనేశ్వర్‌లలో రెండు రోజులు థ్రిల్లింగ్ రైడ్స్, డీజే మ్యూజిక్, ఎక్స్టెండెడ్ పార్క్ అవర్స్, ప్రత్యేక ఆఫర్‌లతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వండర్లా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఆగస్టు 2, 3 తేదీలలో, వండర్లా ఎంట్రీ టిక్కెట్లు, టికెట్ ప్లస్ ఫుడ్ కాంబోలపై బై 1 గెట్ 1 ఫ్రీ టికెట్ ఆఫర్ అందిస్తునట్లు చెప్పారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ లో అందుబాటులో ఉన్న ఈ పరిమిత కాల ఆఫర్, రైడ్‌లు, లైవ్ ఎంటర్టైయిన్మెంట్, పండుగ ఉత్సాహంతో నిండిన రోజును ప్లాన్ చేసుకునే స్నేహితులకు సరైనదని అన్నారు. హైదరాబాద్, బెంగళూరు, కొచ్చిలోని వండర్లా పార్కులు, అతిథులు తమ రోజును మెరుగుగా ఆస్వాదించేందుకు రోజుకు 11 గంటల పాటు తెరిచి ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ https://bookings.wonderla.com%| లేదా ఫోన్ 8414676333, 9100063636, భువనేశ్వర్ https://bookings.wonderla.com%| లేదా ఫోన్ 0674-6640300 లో సంప్రదించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI
O.S.No. 444 of 2025
Between:-
Alluri Sathya Sujatha And others Rep by their G.P.A Holder A.V.Srinivasa Raju .. Plaintiffs
And
1. The Tahsildar, Keesara Mandal, Medchal-Malkajgiri District.
2 The Tahsildar, Bheemunipatnam Mandal, Vishakhapatnam District, A.P.
3. All Concerned ..Defendants
To
D-3 ALL CONCERNED
Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring that the Plaintiffs are the Legal Heirs and Successors of Late Varanasi Venkata Harigopal S/o. Venkateswara Rao who died and 11-04-2021 and the suit is stands posted to 06-08-2025. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 06-08-2025 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
(BY ORDER OF COURT)
Sd/- (Kanchi Rajagopal)
( G.Venkatram Reddy)
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: Malkajgiri
OS.No. 598 of 2025
Between:
T Balram & others ...Plaintiffs
AND
Tahsildar, Alwal, Medchal - Malkajgiri District & another ...Defendants
NOTICE
To,
1. The Tahsildar, Alwal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...Defendants
Please take notice that the above named plaintiff has filed the above SUIT FOR DECLARATION OF LEGAL HEIRS against you in the I Addl. Junior Civil Judge, at Malkajgiri. The Hon'ble Court has directed notice through paper publication against you.
The above case stands posted on 01-09-2025 at 10:30am for your appearance before the Hon'ble Court. If you fail to appear on that day, the matter will be heard and decided ex-parte.
(By Order of the Hon'ble I Addl. Junior Civil Judge, at Medchal)
Address for service:
Janga Srikanth Yadav, B.A., LL.B., LL.M., MCJ,
M Sai Kiran Goud, B.A., LL.B.,
Advocate(s),
# 101, Ambika Nilayam, Backside Shivalayam Temple, KLR Venture Road, Medchal, Medchal-Malkajgiri Hyderabad - 501 401. Ph.No. 8686863259

# ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన మాజీ జడ్జి డాక్టర్ డి.హేమంతకుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మనదేశంలోని ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలని, లేదంటే కోర్టులో తదనంతర పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని మాజీ జిల్లా-సెషన్స్ జడ్జి, తెలంగాణ ఎన్నికల సంఘం న్యాయ సలహాదారు డాక్టర్ డి.హేమంత కుమార్ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని తొలి ఏడాది ప్రేరణ కార్యక్రమం %-% 2025లో భాగంగా, 'చట్టపరమైన హక్కులు, బాధ్యతలను సూచించడం'పై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. పుట్టుక నుంచి మరణం వరకు జీవితంలోని ప్రతి దశలోనూ చట్టం యొక్క ఔచిత్యాన్ని డాక్టర్ హేమంత్ వివరించారు. ర్యాగింగ్ నిరోధక చట్టాలు,ఫోక్సో చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, రాజ్యాంగ నిబంధనలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలతో సహా పలు కీలక చట్టాల గురించి విద్యార్థులకు ఆయన విడమరచి చెప్పారు. ఈ చట్టపరమైన చట్రాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, న్యాయ సలహా కోరుకునే ఎవరైనా జిల్లా న్యాయ సేవా సంఘం చైర్మన్ లేదా కార్యదర్శికి లేఖ రాయడం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని ప్రోత్సహిస్తూ, మిమ్మల్ని మీరు తగ్గించుకోకండి.మీరు దృష్టి కేంద్రీకరించినట్లయితే, కోరుకున్నది సాధించవచ్చని డాక్టర్ హేమంత కుమార్ స్పష్టీకరించారు. సమర్థవంతమైన అభ్యాస పద్ధతులపై దృష్టి సారించేలా ఆయన ఐసీఆర్ సూత్రాన్ని ప్రవేశపెట్టారు. ఐ అంటే ఆసక్తి (ఇంట్రస్ట్),సీ అంటే ఏకాగ్రత (కాన్సంట్రేషన్), ఆర్ అంటే పున:సమీక్ష (రివిజన్) అని చెబుతూ, ఆసక్తి, ఏకాగ్రతతో క్రమబద్ధమైన పున:సమీక్ష విద్యా విజయానికి కీలకమని నొక్కి చెప్పారు. సోషల్ మీడియాపై అధిక సమయం వెచ్చించడం గురించి ఆయన ప్రస్తావిస్తూ, రోజుకు 45 నిమిషాలు సోషల్ మీడియాకు వెచ్చిస్తే, ఏడాదికి 273 గంటలు వృథా అవుతాయని, అదే సమయాన్ని ఏదైనా ఇష్టమైన అంశాన్ని నేర్చుకోవడానికి కేటాయిస్తే అందులో నైపుణ్యం సాధించవచ్చన్నారు. నేర్చుకునే విధానాల గురించి కూడా డాక్టర్ హేమంత కుమార్ ప్రస్తావించారు. చదవడం ద్వారా 10 శాతం నేర్చుకుంటామని, వినడం ద్వారా 20 శాతం, చూడడం ద్వారా 30, చూస్తూ-వినడం ద్వారా 50, చర్చించడం ద్వారా 70, చేయడం ద్వారా 80, సహచరులకు బోధించడం ద్వారా 95 శాతం నేర్చుకుంటామని ఆయన పేర్కొన్నారు. మనదేశంలోని ప్రముఖ ఇంజనీర్లు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, నార్ల తాతారావు వంటి వారి జీవిత చరిత్రలను చదవడం ద్వారా ప్రేరణ పొందాలని తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు డాక్టర్ హేమంత కుమార్ సూచించారు. సదుద్దేశం, అంకితభావంతో ఇంజనీరింగ్ విద్యను కొనసాగించేలా వారిని ప్రేరేపించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఈశ్వరయ్య పున్నా, అతిథిని సత్కరించడంతో ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఈచ్ వన్ ప్లాంట్ వన్ ప్రోగ్రాం

- మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం
- పచ్చదనం పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం
- శ్రీ చైతన్య ఏ.జి.ఎం టి.సతీష్





వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ చైతన్య పాఠశాల వనస్థలిపురం బ్రాంచ్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్‌కి సంబందించి ఈచ్ వన్ ప్లాంట్ వన్ (చెట్లు నాటడం ) అనే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.ఎం టి. సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, అకాడమిక్ జోనల్ కో ఆర్డినేటర్ జితేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.జి.ఎం సతీష్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత అన్న అంశం గురించి వివరించారు. పచ్చదనం పరిశుభ్రత రెండు కూడా ఆరోగ్యకరమన సమాజానికి, పర్యావరణానికి చాలా ముఖ్యమైనవన్నారు. పచ్చదనం అంటే మొక్కలు, చెట్లు, తోటలు, ఇలా ప్రకృతిని పెంచడం, పరిశుభ్రత అంటే పరిసరాలను, ఇంటిని,శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడమని, ఈ రెండింటిని కాపాడుకుంటేనే మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలమని వివరించారు. మొక్కలు, చెట్లు, నేలను పట్టి ఉంచి మట్టి కోతకు గురికాకుండా కాపాడుతాయని తెలిపారు. పర్యావరణాన్ని కాలుష్యాన్ని తగ్గించవచ్చని భావితరాలకు స్ఫూర్తిగా శ్రీచైతన్య పాఠశాల ఉంటుందన్నారు. విధ్యార్థులందరు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, ఏ.ఓ మల్లేష్, ఐపిఎల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, సి బ్యాంచ్ ఇన్‌చార్జ్ జ్యోతి, ప్రైమరీ ఇన్‌చార్జ్ సునీత, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ దుర్గ, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం నాటిన మొక్కను పరిరక్షించుకుందాం



- పర్యావరణ హితం ప్రతి ఒక్కరి బాధ్యత
- బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ః సమాజ హితం అనేది ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని, పర్యారణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం ఆయన బిఎన్‌రెడ్డినగర్ మెయిన్ రోడ్డు ట్రూ వాల్యూ డివైడర్ వద్ద చెట్ల మొక్కలను నాటారు. ఈ సృష్టిలో స్వచ్ఛమైన గాలి,స్వచ్ఛమైన నీరు కావాలని, గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికాంగా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, డి విజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్‌రెడ్డి, జిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్, ట్రూ వాల్యూ మేనేజర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి : కెపి.వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : దేవాలయం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఆలయ సమగ్ర అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటి పరిధి బౌరంపేట్ బంగారు మైసమ్మ దేవాలయం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు

### కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలలో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యల పరిష్కా రానికి సత్వర చర్యలు తీసుకుంటానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ హామీనిచ్చారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎం డీసీ, అనంత సరస్వతి నగర్ కాలనీలలో ఆయన, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి కాలనీలో నెలకున్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. సెంటర్ డ్రైనేజీ సిస్టమ్ కావా లని, పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేయాల ని ఈ సందర్భంగా కాలనీ వాసులు కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ఆయా పనులు త్వర గా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాల ని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఏ ఈ దివ్యజ్యోతి, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజస్విని, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీ కాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, ఉమేష్ సింగ్, కాలనీవాసులు సిక్కా ప్రభాకర్ గౌడ్, ఆర్.యాదగిరి, సత్తయ్య గౌడ్, ఇంద్ర సేనా రెడ్డి,ఐనర్ కుమార్, హరీష్, ఓరుగంటి రమేష్, పి. మల్లేష్ ,వై వీ సుబ్రహ్మణ్యం, రవీం ద్రనాథ్ రెడ్డి,మల్లికార్జున రాజు,వెంకటరత్నం, రాధ తదితరులు పాల్గొన్నారు

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో గురువారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో600 మంది రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి కార్పొరేటర్ ఎం. నర్సింహా యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివో యూనియన్ జిల్లా నేతలు కురాడి శ్రీనివాస్,కె.ఆర్.రాజ్‌కుమార్,వైదిక్,ముఖీమ్, శివకుమార్‌తోపాటు ఏపిఆర్ఓ ,మహ్మద్ వహీద్,మిత్రులు కామ్‌రాన్,ఉస్మాన్‌అలీ ,మహ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తన్న జీవితం అందరికీ ఆదర్శం

**బండారు దత్తాత్రేయకు స్వర్గీయ మహాకాళి మహేశ్ అవార్డు ప్రదానోత్సవ సభలో డా. బండా ప్రకాశ్, వకుళాభరణం కృష్ణ మోహన్ రావు**




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 31 : హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విలువలతో కూడిన రాజకీయ నాయకుడు, అజాతశత్రువు అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్ అన్నారు. ప్రతియేటా హైదరాబాద్ బోనాలు పండుగ సందర్భంగా నిర్వహించే మహాకాళి మహేశ్ గౌడ్ బోనాల ప్రతిష్మాత్మక 2025 పురస్కారాన్ని బండారు దత్తాత్రేయకు ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. బండా ప్రకాశ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దత్తాత్రేయ తన జీవితం రాజకీయా రంగానికే అంకితం చేశారని కొనియాడారు. దత్తాత్రేయ మాట్లాడుతూ.. పాతబస్తీలో పుట్టి పెరిగిన తనకు ఈ పురస్కారం ఒక గొప్ప అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. బోనాలు ఆడపిల్లల స్త్రీమూర్తులకు అర్పించే భక్తి పండుగ అని మన సంస్కృతిలో ఆడపిల్లల గౌరవాన్ని ప్రతిబింబించే ప్రత్యేక పండుగ మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని తెలిపారు.

తన రాజకీయ ప్రయాణంలో ప్రజా సేవను మాత్రమే ధ్యేయంగా పెట్టుకున్నానని, ప్రజల ప్రేమే తనకు పెద్ద బహుమతి అని తెలిపారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. మహాకాళి మహేశ్ సింహవాహిని దేవాలయ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ.. పాత నగర బోనాలు-దేవాలయాల ప్రశస్తిని, వాటి అభివృద్ధికి కృషి చేసిన మహాకాళి మహేశ్, కె. ప్రకాశ్, వెంకట్‌స్వామి, లింగం మున్నగు వారి సేవలను స్మరించుకున్నారు. మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బండారు దత్తాత్రేయ సేవలను కొనియాడారు. తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో భాషా-సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, జోగిని నిషా క్రాంతి, దైవజ్ఞ శర్మ, మారుతి యాదవ్, గోపిశెట్టి రాఘవేందర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉత్తమ పాత్రికేయులకు, అధికారులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమ సమన్వయకర్తలుగా ట్రస్ట్ చైర్మన్ కె. ప్రవీణ్ కుమార్, అధ్యక్షుడు జి. అర్వింద్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్ వ్యవహరించారు. సభకు ముందు బోనాల నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రూపాల్లో ప్రదర్శించిన కళా ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.

# ఆగస్టు 3న ఆర్యవైశ్యుల చలో హైదరాబాద్‌కు తరలి రండి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ఆగస్టు 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో తలపెట్టి వైశ్య రాజకీయ రణభేరికి రాష్ట్రవ్యాప్త వైశ్యులు తరలి రావాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు మల్లి పెద్ది శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇతర వైశ్య సంఘాల నేతలతో కలిసి డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త " వైశ్య రాజకీయ రణభేరి " పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పోరాటాలతోనే అవకాశాలు వస్తాయని అన్నారు. జనాభా దామాషా ప్రకారం అవకాశాలు దక్కాలంటే వైశ్యుల మధ్య ఐక్యత ఉండాలని కోరారు. మేమెంతో మాకన్ని అవకాశాలు రాజ్యాధికారంలో పాలకులు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు జనాభాకు అనుగుణంగా రాజకీయ అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. తమకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయమని ఆవేదన చెందారు. తమకు 30 ఎంపీపీ, 30 జడ్పిటిసి, కనీసం ఒక జడ్పీ చైర్మన్ ,ఒక మేయర్, 15 మున్సిపల్ చైర్మన్ స్థానాలు కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ లో వర్గీకరణ వైశ్య కమిషన్ ఏర్పాటు, అగ్రవర్ణాల వివరాలు కులాల వారీగా ప్రకటించడం, నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత, స్కిల్ యూనివర్సిటీలో వైశ్యులకు 25 శాతం సీట్ల కేటాయింపు, విదేశీ విద్యా సహాయ నిధి ఏర్పాటు, వైశ్య బంధు ప్రకటన, ఇండస్ట్రియల్ కారిడార్లలో వైశ్య పారిశ్రామికవేత్తలకు 25 శాతం కేటాయింపు వంటి ప్రధాన డిమాండ్లతో రాజకీయ రణభేరి నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే రణభేరి సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైశ్యులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కాచం సత్యనారాయణ గుప్త పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు వైశ్య సంఘాలు అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ ఆర్గనైజేషన్), ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నేతలు రణభేరి సభకు సంఘీభావం తెలిపారు. తాము భారీ ఎత్తున తమ అనుచరులతో తరలివచ్చి సభను విజయవంతం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య నేతలు నమశ్శివాయ, శ్రీధర్, నాగేంద్రయ్య, స్రవంతి, ప్రేమ్ గాంధీ, సతీష్ గుప్తా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తన అనాధ ఆశ్రమానికి నాగార్జున స్కూల్ విద్యార్థుల వితరణ



**చిన్నారులలో సేవా భావం పెంపొందించడానికే చారిటీ డే: చైర్మన్ విఠల్ రెడ్డి**

కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :సాగర్ రోడ్డు హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మాంటెస్సోరీ, ఐ. ఐ. టి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు గురువారం కీర్తన అనాధ ఆశ్రమానికి ఎనిమిది క్వింటాళ్ల బియ్యం, 50 కేజీల కందిపప్పు విరాళంగా అంద చేశారు. నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఛారిటీ డే నిర్వహించారు. విద్యార్థుల నుంచి సేకరించిన సరకులకు తోడు యాజమాన్యం మరి కొంత కలిపి ఆశ్రమానికి విరాళంగా అంద చేశారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. చిన్నారుల్లో సేవా భావం పెంపొందించడానికి తమ పాఠశాలల్లో ఏడాదిలో ఒక రోజు ఛారిటీ డే నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించి వారిని ఉన్నత విలువలు కల్గిన పౌరులుగా తీర్చిదిద్దాలని విఠల్ రెడ్డి సూచించారు. చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి తమ విద్యాసంస్థలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ ఛైర్ పర్సన్ జి. రజని విఠల్ రెడ్డి, సీ. ఏ. ఓ ఏ. శేషా రావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజ శేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ ఏ. పద్మావతి, ఇన్చార్జిలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రేమనగర్‌లో వర్షాకాల పారిశుద్ధ్య కార్యక్రమం

- జిహెచ్ఎంసి అధికారుల పర్యటన
- చెత్త, మట్టి కుప్పలపై బస్తీవాసుల నుంచి ఫిర్యాదులు
- సమస్యల పరిష్కారం కోసం హామీ ఇచ్చిన అధికారులు




సోమాజిగూడ/మేజర్ న్యూస్:జిహెచ్ఎంసి నిర్వహిస్తున్న వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం కింద ఈరోజు ఉదయం ప్రేమనగర్ బస్తీలో పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో సర్కిల్ 18 డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, యూసీడీ ప్రాజెక్ట్ అధికారి ఆశ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్ బాబు, బస్తీ నాయకులతో కలిసి వివిధ సమస్యలను పరిశీలించారు. చెత్తను రాత్రివేళ రోడ్లపై పడేస్తున్న కొంతమంది నివాస దారులపై బస్తీవాసులు ఫిర్యాదు చేయగా, డిప్యూటీ కమిషనర్ వారిని చురకలాడుతూ అవగాహన కల్పించారు. రాత్రివేళ చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. నాలాల దగ్గర పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించేందుకు శానిటేషన్ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారి మరమ్మతు, కొత్త రిక్షాల కేటాయింపు, వర్షపు నీటి వల్ల రోడ్లపై వచ్చిన మట్టిని తొలగించేందుకు సూచనలు ఇచ్చారు. అయితే, చిన్న వీధుల్లో మట్టి కుప్పలు అలాగే ఉండిపోవడంతో మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫిర్యాదు చేసేందుకు బస్తీవాసులు యోచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి కె.హెచ్. భగవాన్ దాస్, దయాకర్ యాదవ్, మధురవేణి, సునీత, గట్టుపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అదేశాల మేరకు గురువారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్ ఆధ్వర్యంలో ఉదయం - 8గంటలకు , చింతపల్లి గూడ గ్రామముకు సంబందించి అర్హులకు నూతన రేషన్ కార్డు లను అంద చేశారు. కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్, ఆదిభట్ల మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ జంబాల శ్రీరాములు, బిల్ కలెక్టర్ శాతం నరేందర్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జోగు నర్సింహ , జోగు ముత్యాలు, జోగు సంజీవ , జోగు అర్జున్, జోగు సుమన్, కొండ్రు శివ కుమార్, జోగు మహేందర్, జోగు రాజు, భాస్కర్ రెడ్డి, జోగు సంధ్య, , జోగు బాలయ్య, నైనంపల్లి నర్సింహ, జోగు బాలమ్మ,, చెరుకూరి నరసమ్మ, అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ

**జనహిత పాదయాత్రకు జూబ్లీహిల్స్ నాయకుడు నవీన్ యాదవ్ మద్దతు**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలిచిందని, రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధించగలదని ప్రజలు విశ్వసించి భారీ మెజారిటీతో గెలిపించారని జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి దారితీసే ఉద్దేశంతో ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ప్రారంభించిన జనహిత పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం రంగారెడ్డి జిల్లా పరిగిలో ప్రారంభమైన ఈ పాదయాత్రకు మద్దతుగా నవీన్ యాదవ్ హాజరై, రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజల ఆశయాల ప్రతినిధిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతోంది. పార్లమెంటులో బీసీ బిల్లును కూడా త్వరలో ఆమోదించేందుకు కేంద్రం దిశగా కృషి చేస్తుందనే ఆశాభావం ఉన్నది" అని నవీన్ యాదవ్ అభిప్రాయపడ్డారు.

# ఎలోన్ మస్క్ పేపాల్ కలను చెడగొట్టింది

## గూగుల్ అతనికి కొత్త ఆరంభం ఇచ్చింది



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇది ఉత్కంఠభరితమైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ కథాంశంలా అనిపిస్తుంది, కానీ ఇదంతా నిజమే. 2007లో, భారతీయ వాతావరణ పోరాట యోధుడు, ఆవిష్కర్త సందీప్ చౌదరి రాత్రికి రాత్రే తన కలలు కూలిపోయాయి, ఎలోన్ మస్క్ సహ-స్థాపించిన పేపాల్ ఒక కీలకమైన అంతర్జాతీయ చెల్లింపును అనుకోకుండా నిలిపివేసింది. జైపూర్ నుండి పనిచేస్తున్న సందీప్ ప్రతిష్టాత్మకమైన స్టార్టప్ స్తంభించిపోయింది. పేపాల్ అతని నిధులను నిలిపివేసింది, రుణాలు పెరిగాయి, ఆఫీసు అద్దె చెల్లించడం అసాధ్యం అయింది చివరికి, అతను ఆఫీసును మూసివేయవలసి వచ్చింది. 2008 నాటికి, అతను జైపూర్‌లోని ఒక నిరాడంబరమైన అద్దె ఇంట్లోకి మారాడు, అక్కడ పరిస్థితులు మరింత దిగజారాయి. ఒకానొక సమయంలో, అతని తండ్రి అతనికి ఒక అల్టిమేటం ఇచ్చాడు, "నువ్వు ఈ ఇంటిని నడపలేకపోతే, మనం గ్రామానికి తిరిగి వెళ్దాం. టైలరింగ్ నేర్చుకోండి కలలు కనడం మానేయండి."ఈ మాటలు ఎవరినైనా విచ్ఛిన్నం చేయగలవు, కానీ అవి సందీప్‌ను మరింత బలపరిచాయి. ఆపై గూగుల్ యాడ్ సెన్స్ నుండి ఒక చిన్న చెక్కు రూపంలో ఒక అద్భుతం వచ్చింది."ఇది పెద్ద మొత్తం కాదు, కానీ నాకు చాలా అవసరమైన సమయంలో అది వచ్చింది. పేపాల్ నన్ను పడగొట్టింది, గూగుల్ నన్ను తిరిగి పైకి లేపింది,"అని సందీప్ గుర్తుచేసుకున్నాడు.నేడు, సందీప్ అనేక మిలియన్ డాలర్ల విలువైన స్టార్టప్‌కు నాయకత్వం వహిస్తున్నాడు. అతను గ్రహానికి అంకితమైన సంస్థ అయిన సేవ్ ఎర్త్ మిషన్‌కు భారతదేశ అధ్యక్షుడు కూడా. అతని బృందం ఇటీవల కేవలం ఒక గంటలో 5 లక్షలకు పైగా చెట్లను నాటడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను తిరిగి వ్రాయడం ద్వారా ప్రపంచ ముఖ్యాంశాలలో నిలిచింది. సందీప్ ఇప్పుడు ఫోర్బ్స్,రాయిటర్స్, టెడ్ ఎక్స్ , ఈ బిజినెస్ ఇన్‌సైడర్ ది గ్లోబ్, మెయిల్ వంటి ప్రపంచ వేదికలలో వాతావరణ చర్యలో ఆలోచనా నాయకుడిగా గుర్తింపు పొందాడు. తన కొత్త చొరవ, "ది బిగ్గెస్ట్ కేస్ స్టడీ ఆన్ ఎర్త్" తో, అతను పాడ్‌కాస్ట్‌లు, ప్రచురణలు మరియు గ్లోబల్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి తదుపరి తరం పెద్ద కలలు కనడానికి,ధైర్యంగా నిర్మించుకో వడానికి మరి తమను తాము నమ్ముకోవడానికి ప్రేరేపించాడు.ఎలోన్ మస్క్ అంగారక గ్రహాన్ని చేరుకోవాలని కలలు కంటున్నాడు, నేను భూమిని సరిచేయాలని కలలు కంటున్నాను. గూగుల్ నాకు రెండవ జీవితాన్ని ఇచ్చింది.ఇప్పుడు నేను భూమి కి రెండవ అవకాశం ఇవ్వాలనుకుంటున్నాను" అని సందీప్ చెప్పారు.

# వండర్లాలో ఫ్రెండ్‌షిప్ డే వీకెండ్‌ను సెలబ్రేట్ చేసుకోండి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:భారతదేశం లో అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చెయిన్‌అయిన వండర్లా హాలిడేస్, ఈ సంవత్సరం తన ఫ్రెండ్‌షిప్ డే సెలబ్రేషన్స్ బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, భువనేశ్వర్‌లలో రెండు రోజులు థ్రిల్లింగ్ రైడ్స్, డీజే మ్యూజిక్, ఎక్స్టెండెడ్ పార్క్ అవర్స్ ప్రత్యేక ఆఫర్‌లతో ఘనంగా నిర్వహిస్తోంది. ఆగస్టు 2, 3 తేదీలలో, వండర్ల ఎంట్రీ టిక్కెట్లు, టికెట్, ఫుడ్ కాంబోలపై బై 1, గెట్ 1 ఫ్రీ టికెట్ ఆఫర్ అందిస్తుంది. ప్రత్యేకంగా ఆన్‌లైన్ లో అందుబాటు లో ఉన్న ఈ పరిమిత-కాల ఆఫర్, రైడ్‌లు, లైవ్ ఎంటర్టైయిన్మెంట్ పండుగ ఉత్సాహంతో నిండిన రోజును ప్లాన్ చేసుకునే స్నేహితులకు సరైనది. బెంగళూరు, హైదరాబాద్ కొచ్చిలోని వండర్లా పార్కులు, అతిథులు తమ రోజును మెరుగుగా ఆస్వాదించేందుకు రోజుకు 11 గంటల పాటు తెరిచి ఉంటాయి. రైడ్‌లకు మించి, ప్రతి వండర్ల పార్క్ రోజంతా అధిక ఉత్సాహభరిత కార్యకలాపాలు ఎన్నింటినో నిర్వహిస్తుంది:



ఫ్రెండ్‌షిప్ డే వేడుకల గురించి వండర్లా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి మాట్లాడుతూ, "ఈ డిజిటల్ యుగంలో స్క్రీన్ల ద్వారా మాత్రమే జరిగే సంభాషణల కన్నా, నిజ జీవితంలో కలసి గడిపే క్షణాలే నిజమైన ఆనందాన్ని అందిస్తాయని మేము నమ్ముతాం. గత 25 సంవత్సరాలుగా వండర్లా, ఆట, థ్రిల్, మరియు అనుభూతుల ద్వారా ప్రజలు తిరిగి కలుసుకునేందుకు సురక్షితమైన నాణ్యతతో కూడిన వాతావరణాన్ని అందిస్తూ వస్తోంది. మా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు మా భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత ,సమర్ధవంతమైన కార్యాచరణ ఆధారంగా అతిథులు ఫోన్లు పక్కన పెట్టి, నిజమైన మిత్రులతో జ్ఞాపకాలను సృష్టించేందుకు, మరింత వినోదంగా గడిపేందుకు ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని అన్నారు. ఫ్రెండ్రీస్‌యూనియన్ అయినా లేదా ఆకస్మిక వీకెండ్ ప్రణాళిక అయినా,ఈ ఫ్రెండ్‌షిప్ డే వీకెండ్ సెలబ్రేట్ చేసుకోవడానికి సరైన ప్రదేశం వండర్లా. ఈ ఆఫర్ కోసం బుకింగ్‌లు ఆగస్టు 3వ తేదీ ఉదయం 9 గంటల వరకు ప్రత్యేకంగా ఎంపిక చేసిన భాగస్వాముల ద్వారా తెరిచి ఉంటాయి. ప్రతి పార్కుకు సంబంధించిన అన్ని ప్రత్యేక ఆఫర్లు వండర్లా ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. వివరాలు క్రిందఇవ్వబడ్డాయి: ?హైదరాబాద్ పార్క్ -ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్: సంప్రదించండి - 084 146 76333, о91 91000 63636 ?భువనేశ్వర్ పార్క్ - ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్: సంప్రదిం చండి - 0674 %- 6640300

# తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుగా నియమితులైన ఎం. రామచందర్‌ని సన్మానించిన తార్నాక వాకర్స్ అసోసియేషన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తార్నాక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇటీవల తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమి తులైన ఎం. రామచందర్ ని, ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. బీజేపీ తెలంగాణా అధ్యక్ష పదవిని స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ గౌరవ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా హాజరైన డా. జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ %-% రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది. బీజేపీ తెలంగాణను సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లే నైపుణ్యం, దృఢ నిబద్ధత ఆయనలో ఉన్నాయని మా విశ్వాసం," అని అన్నారు.ఈ కార్యక్రమానికి టార్నాకా వాకర్స్ అసోసియేషన్‌కి చెందిన పలువురు ప్రముఖ సభ్యులు హాజరయ్యారు. వారిలో డా. ఏ.వి. రావు, మూర్తి, జగన్నాథ్ రెడ్డి, మురళి, అయ్యప్ప రమేష్, రాం రెడ్డి, వెంకట్ రావు, డా. శణ్ముఖ రావు, నాయుడు, మరియు సత్యనారాయణ పాల్గొన్నారు.కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగింది. సభ్యులు రామచందర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

# 7న 'మోహన' రాగం

**ముషీరాబాద్,మేజర్ న్యూస్** మోహన' రాగ మహామూర్తిమంతమాయే -శీర్షికన ఈనెల 7న గాయకుడు కల్లేపల్లి మోహన్ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరిని నిర్వహిస్తున్నారు.అస్లెడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.అల్లం ఛాయ్ గ్రూప్,రాగా ఆర్ట్స్,శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ సహకారంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు.గాయకులు కల్లేపల్లి మోహన్ 50యేళ్ళ గాన ప్రస్థానం,యూట్యూబ్‌లో 5వేల పాటలను పాడిన సందర్భాలను పురస్కరించుకుని మోహనరాగం సినీగీతాల విభావరిని నిర్వహిస్తున్నారు. ఈ వివరాలను జి.చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు

# ద్వారకామయి నగర్ కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని ద్వారకామయినగర్ కాలనీ లో గురువారం పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగా యి. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హజరైన నాయకుల ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మా నించారు.ఈ కార్యక్రమంలో ద్వారకామయి నగర్ కాలనీ అధ్యక్షుడు కుమారస్వామి, మాజీ అధ్యక్షుడు,తెలంగాణ ఉద్యమకారు డు, సీనియర్ నేత తోట నాగేష్, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్త య్య, ఉపాధ్య క్షుడు బుద్ధి నర్సింగ్ రావు, చంద్రకాంత్, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు

## పౌర హక్కుల దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఆధ్వర్యంలో గురువారం ఉదయం జియాగూడ డివిజన్ ఇమాంపురాలోని నవ భారత సంఘం కమ్యూనిటీహాల్‌లో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి మాట్లాడుతూ మండలానికి చెందిన అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులను అందజేస్తామని,డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పేర్కొన్న హక్కుల సాధనకు నడుంబిగించాలన్నారు. నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇప్పటివరకు రేషన్ కార్డులు ఇవ్వలేదని,ఏస్సీ సర్టిఫికేట్ జారీలోకూడ తీవ్రం జాప్యం జరుగుతుందని, మీ సేవాలో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఎం.ఆర్.ఓ. నుంచి టైం బాండ్‌లో సర్టిఫికేట్లు అందడంలేదని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. ఎస్సీలను ఏ.బి.,సి.డి.లుగా విభజిస్తూ ప్రభుత్వం జి.ఓ. జారీ చేసిందని, బోగస సర్టిఫికేట్‌లను జారీ చేయవద్దని,తప్పని సరిగ్గా పూర్తి విచారణ జరిపిన తర్వాతనే ఏస్సీ సర్టిఫికేట్‌ను జారీ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బల్దియా,కుల్సుంపురా పోలీసులు,సివిల్ సప్లయ్ శాఖలకు చెందిన పలువురు కిందిస్థాయి అధికారులు,బస్తీవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవ భారత సంఘం నేతలు జి. వినయ్‌కుమార్,వై.జస్వంత్‌కుమార్,ఎం.మహేష్‌బాబు,సి. బాబు, ఎం. నర్సింగ్‌రావు,ఎం.మహేందర్,కిరణ్,తోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 1.28 కోట్లతో స్ట్రాం వాటర్ డ్రైన్ పనులు

## ప్రారంభించిన కార్పొరేటర్ సభిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్ ఖుబా మసీద్ నుండి సర్వే నంబర్ 18 వరకు వర్షపునీటి సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ సభిహాబేగం, మేడ్చల్జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ గురువారం రూ. 1.28 కోట్ల రూపాయల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఇక్కడి ప్రజలు నీటి నిల్వలు ఉండటంతో రాకపోకలకు ఇబ్బందుకు పడుతున్నారని అన్నారు. ఈ స్ట్రాం వాటర్ డ్రైన్ ఏర్పాటు చేసాక సమస్యను శాస్వతంగా పరిష్కరించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, అబ్దుల్ రహీమ్, సయ్యద్ నసీర్, జవిదుద్దీన్, ఇస్మాయిల్, చాంద్పాష్, ఉస్మాన్, సయ్యద్ కరీమ్, మొయిన్, నూర్ ఖాన్, మొయిజ్, జిలాని, దస్తగిరి, ఖదీర్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# బోరబండ డివిజన్ అభివృద్ధే లక్ష్యం

- మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్
- రూ. కోటి రూపాయలతో అభివృద్ధి పనులు
- సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



బోరబండ, మేజర్న్యూస్ : బోరబండ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. డివిజన్ పరిధిలోని రాజ్నగర్, బంజారానగర్, స్వరాజ్నగర్ బస్తీలలో రూ. కోటీ రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు తెలంగాణ కార్మిక ఉపాధి శిక్షణ, కార్మాగారాలు, గనుల భూగర్భశాఖా మంత్రి వివేక్ వెంకట్స్వామితో కలిసి మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ శంకుస్థాపన పనులు ప్రారంభించారు. అనంతరం రాజ్నగర్లో సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ కార్పొరేషన్ మువ్వ విజయబాబు, రహ్మత్నగర్ కార్పొరేటర్ సిఎన్రెడ్డి, జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యుఎస్బి,ఈసీడీసిఎల్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# గౌతంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## వ్యక్తిగత వికాసంపై ప్రసంగించిన అధ్యక్షులు డా. ఎస్.పి.భారతి






సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విద్యా వాకాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం అడ్డగుట్ట ప్రభుత్వ హైస్కూల్లో గౌతంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌతంనగర్ లయన్స్ క్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. ఎస్పీ భారతి పాల్గొని,విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యక్తిగత వికాసంపై ప్రసంగించి,వారికి తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. ఎస్పీ భారతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి పౌరులుగా మారాలంటే,అందుకు కృషి,పట్టుదల,ఏకాగ్రత ఎంతో అవసరం,పాఠశాలలో తమను విద్యాను బోధించే గురువులు చెప్పె పాఠాలను శ్రద్ధతో,ఓపికతో,ఏకాగ్రతతో వింటే, పరీక్షల్లో సునాయాసంగా విజయం సాధిస్తారని ఆమె చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే పేదల పాఠశాలలుకాదని, నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది,ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా తీర్చిదిద్దేదిశగా తీర్చిదిద్దడం ఎంతో ప్రశంసనీయమన్నారు. క్లబ్ తరపున నగరంలోని మురికివాడల్లోనున్న 10 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, స్కూల్ వారి అనుకూలతనుబట్టి 2025,జూలై నుంచి,2026వరకు విద్యా వికాసం తరపున పలు సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు తనవంతు పూర్తి సహకారం అందజేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్,లయన్ మనోహర్రెడ్డి,క్లబ్ అధ్యక్షులు డా. ఎస్.పి. భారతి,రాజమౌళిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శృతిరెడ్డి భవాని ప్రసాద్ వక్తగా విచ్చేసి,ప్రసంగించారు.

### అక్రమ నిర్మాణం కొనసాగుతున్నా ప్రభుత్వ బోర్డు తొలగించిన తరువాత

# మళ్లీ ఉంచి డ్రామా చేస్తున్న అధికారులు..!



బంజారాహిల్స్,మేజర్న్యూస్ః బంజారాహిల్స్ రోడ్ నెం.5లో ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణంపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ భూమిపై ఉన్న హెచ్చరికా బోర్డును నిర్వాహకులు తొలగించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు.పౌరుల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎంఆర్ఓ కార్యాలయం నుంచి ఉద్యోగిని పంపించి బోర్డును మళ్లీ పెట్టిస్తున్నారు. ప్రజలకు 'బోర్డు తొలగించలేదు' అన్న మాయమాటలు చెబుతూ కేవలం నటనతో మిమ్మల్ని మోసం చేస్తున్నారు. కానీ వాస్తవంగా నిర్మాణ పనులు మాత్రం అర్ధరాత్రులకూ కొనసాగుతూనే ఉన్నాయి.ఇది పకడ్బందీగా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు జరుగుతున్న ప్రయత్నం అన్నది స్పష్టమవుతోంది. ఎంఆర్ఓ కార్యాలయం, రెవెన్యూ అధికారులు దీనిపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ స్థలంపై జరుగుతున్న ఈ ముట్టడును ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండకూడదు. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# స్టడీ మోడ్ను పరిచయం చేసిన చాట్ జిపిటి

## విద్యార్థుల కోసం అభ్యాసానికి కొత్త దారి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : ఓపెన్ ఏఐ సంస్థ విద్యార్థుల అభ్యాసాన్ని మరింత లోతుగా, సమర్థవంతంగా మార్చేందుకు రూపొందించిన "స్టడీ మోడ్" ను ఛాట్ జీపీటీ లో అధికారికంగా ప్రారంభించింది. ఈ మోడ్ ఫ్రీ, ప్లస్, ప్రో, టీమ్ లాగిన్లతో ఉన్నవారికి తక్షణం అందుబాటులో ఉండగా, త్వరలోనే చాట్ జీపీటీ %జుుఒబ%లో కూడా అందుబాటులోకి రానుంది. చాట్జిపిటి ఇప్పటికే ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన డిజిటల్ అభ్యాస సాధనంగా నిలుస్తున్నది. అయితే, కేవలం సమాధానాలు ఇవ్వడం కాకుండా విద్యార్థులు నిజంగా విషయాలను అర్థం చేసుకునేలా మార్గనిర్దేశం చేయాలనే ఉద్దేశంతో స్టడీ మోడ్ను అభివృద్ధి చేశారు. ప్రధాన లక్షణాలు: ఇంటరాక్టివ్ ప్రాంప్ట్స్: సోక్రాటిక్ ప్రశ్నల ద్వారా విద్యార్థిని ఆలోచించుకునేలా ప్రేరేపిస్తుంది. సులభమైన వివరణలు: క్లిష్టమైన విషయాలను స్పష్టమైన విభాగాలుగా విభజిస్తుంది. వ్యక్తిగతీకరించిన సహాయం: విద్యార్థి స్థాయి ఆధారంగా మారే ప్రశ్నలు, సూచనలు. జ్ఞాన తనిఖీలు: క్విజ్లు, తెరిచిన ప్రశ్నల ద్వారా అధ్యయన పురోగతిని అంచనా వేస్తుంది. వశ్యత: అవసరమొచ్చినప్పుడు స్టడీ మోడ్ను ఆన్/ఆఫ్ చేయగల సౌలభ్యం. భారతదేశ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా: స్టడీ మోడ్ భారతీయ విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉండేలా 11 భాషలకు మద్దతు కలిగింది, వీటిలో తెలుగు కూడా ఒకటి. వాయిస్, ఇమేజ్, టెక్స్ట్ ఇన్పుట్ల కలయికతో మల్టీ మోడల్ లెర్నింగ్ కు అవకాశమిస్తుంది. మెట్రో లేదా గ్రామీణ ప్రాంతం? అన్న తేడా లేకుండా, మొబైల్తో 24/7 సులభంగా పాఠాలను నేర్చుకునే అవకాశం లభిస్తుంది. విద్యా రంగంలో కొత్త యుగానికి నాంది: స్టడీ మోడ్ విద్యార్థుల నుండి ఇప్పటికే అనేక ప్రశంసలు అందుకుంది. క్లిష్టమైన కాన్సెప్ట్ను అర్థం చేసుకోవడంలో ఇది ఎంతో ఉపయుక్తమైందని వారు పేర్కొన్నారు. అభివృద్ధి కొనసాగుతోంది: ఇది ప్రారంభ దశ మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని విజువల్స్, మెరుగైన వ్యక్తిగతీకరణ, లక్ష్య నిర్ధారణ వంటి అంశాలు చేర్చాలని %ూజూవఅూ×% వెల్లడించింది. పైగా, ఓపెన్ ఏఐ భారతదేశంలోని విద్యా సంస్థలు, శాస్త్రవేత్తలతో కలిసి దీన్ని మరింత శక్తివంతంగా మార్చేందుకు కృషి చేస్తోంది.

# సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: సమసమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 19 నుంచి 21 తేదీ వరకు మూడు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఘనంగా జరగనున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు చెప్పారు. మహాసభలు జరిగే ప్రాంతానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, దివంగత 'ఎన్.బాలమల్లేష్ నగర్'గా నామకరణం చేసినట్లు చెప్పారు. వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని ఆయన ప్రకటించారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ అవిష్కరణ కార్యక్రమం గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ జరిగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, వి.ఎస్.బోస్, ఈ.టి.నరసింహా, మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్రశేఖరరావు, సిపిఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఇ. ఉమామహేష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవితో కలిసి కూనంనేని సాంబశివరావు మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ 2022లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సిపిఐ రాష్ట్ర 3వ మహాసభలు జరగగా 4వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరగనున్నాయని వెల్లడించారు. గడిచిన ఈ మూడేళ్లలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను వెలుగులోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. తద్వారా గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 240 సీట్లకు కట్టడి చేయడంలో విజయం సాధించామని చెప్పారు. రాష్ట్రంలో పోడు భూములకు సంబంధించి సిపిఐ నిర్వహించిన ఉద్యమాలతో 75 శాతం ఈ సమస్య పరిష్కారమైందన్నారు. అసంఘటిత కార్మికుల వేతనాల పెంపు కోసం సిపిఐ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. అయితే అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తునే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి.సాయిల గౌడ్, కౌన్సిల్ సభ్యులు బి.వెంకటేశం, పి.ప్రేమ్ పావని, ఆర్.అంజయ్య నాయక్, ఎం.ప్రవీణ్ కుమార్, దామోదర్ ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఎఐఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్యలో బ్యాలెట్ పద్ధతిలో స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీచైతన్యలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, సిసిఏ కెప్టెన్, హౌస్ కెప్టెన్స్‌ని విద్యార్థులు బ్యాలెట్ పద్ధతిలో గురువారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులలో బాధ్యత, సహకారం, ప్రజాస్వామ్య భావాన్ని పెంపొందించడానికి స్కూల్ కేబినెట్ ఎన్నికలు ఉపయోగపడుతాయని అన్నారు.నాయకత్వం,బాధ్యతలకు గల ప్రాముఖ్యతను కమిటీ మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయులు వివరించారు. ప్రిన్సిపాల్ డా.నాగరాజు ఈ ఎన్నికల ప్రక్రియ సిబ్బంది పర్యవేక్షణలో నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగాయని, ఇది విద్యా క్యాలెండర్లో ముఖ్యమైన రోజుగా గుర్తించబడుతుందన్నారు. జరిగిన ఎలక్షన్స్‌లో హెడ్ బాయ్‌గా ఎస్.అభితేజ, డిప్యూటీ హెడ్ బాయ్‌గా ఆర్.జ్ఞానేశ్వర్, హెడ్ గర్ల్‌గా జి. బాల త్రిపుర సుందరి, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా సిహెచ్.చరణ్య, సి ఏ కెప్టెన్ కే.అక్షర డిప్యూటీ



కెప్టెన్. బి. వేదశ్రీ, స్పోర్ట్స్ కెప్టెన్. డి.కె. సుమన్ సింగ్ ,డిప్యూటీ స్పోర్ట్స్ కెప్టెన్. ఎన్. యుక్తశ్రీ, హౌస్ కెప్టెన్స్‌గా ఎస్ .లక్షిత, ఎస్. స్ఫూర్తి ఎం ఎండీ.ముబ్బషిర్, వీ. మాన్యశ్రీ, డిప్యూటీ హౌస్ కెప్టెన్స్‌గా జి .జోష్నా, ఓ.అక్షిత, ఎండీ నఫియా, పి. ఛాన్వితలు ఈ ఎలక్షన్స్‌లో ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.జి.ఎం.కాశిమ్ అలీ, కోఆర్డినేటర్స్ రమేష్, తులసిలు మాట్లాడుతూ విద్యార్థి దశనుండి నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని రాజ్యాంగం పట్ల ఇది గౌరవాన్ని సమాజంపట్ల భాద్యతని పెచుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో డీన్ శ్రీకాంత్, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొని వారి ఓటును వియోగించుకున్నారు, ఈసందర్భంగా ఎన్నుకోబడ్డ ప్రతి విద్యార్థిని పాఠశాల మొత్తం అభినందించారు. ఎన్నోకోబడ్డ విద్యార్థులు త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొని ప్రమాణ స్వీకారం చేసి వారి భాద్యతలు తీసుకోనున్నారు. ఈసందర్భంగా ఎన్నుక కాబడ్డ విద్యార్థులను ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్, శ్రీవిద్యలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మల్కాజిగిరిలో...ఆర్ యుబీ, ఆర్ ఓబీ నిర్మాణ పనులు ప్రారంభించాలి

## రైల్వే డీఆర్ ఎం గోపాలకృష్ణన్‌కు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నిధులు మంజూరైనప్పటికీ మల్కాజిగిరి నియోజకవర్గంలో నేటికి అపరిష్కృతంగా ఉన్న ఆర్ యుబీ, ఆర్ ఓబీ పనులను త్వరగా ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఆయన, సికింద్రాబాద్ డీఆర్ ఎం గోపాలకృష్ణన్, సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూ షణంలను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజిగిరి నియోజకవర్గంలోని భూదేవి నగర్ (ఆల్వాల్) రైల్వే స్టేషన్ పాదచారులకు దారి కొరకు అడిషనల్ గేటు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీనగర్ కాలనీలో (మౌలాలి) డ్రైనేజీ కొరకు ఐలా స్థలం గుండా వెళ్లేం దుకు అను మతి తీసుకొని డ్రైనేజీ పైపులైను వేయాలని, తాళ్ల బస్తీ కాలనీ (ఈస్ట్ ఆనంద్ బాగ్ ) లో రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. వాజ్ పేయినగర్,నేరేడ్ మేట్ (బీపి 8) అర్ యుబీ పనులు త్వరగా చేపట్టాలని,అదే విధంగా చంద్ర గిరి (వినాయక్ నగర్ ) కాలనీలో రైల్వే స్థలంలో నీరు నిల్వ ఉన్నచోట డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఎమ్మెల్యే కోరారు.దీనికి సికింద్రాబాద్ డిఆర్ఎం, రైల్వే చీఫ్ ఇంజనీర్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీముదిరాజ్, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, గౌలీకర్ దినేష్ కుమార్, చిన్నయాదవ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, బంటి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం హయత్ నగర్ డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇస్తామని, పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, వసుపరి బలరాం, ఎర్ర రవీందర్, రాజు నాయక్, వరలక్ష్మి, నీరజ, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోరుక రామ్ ముదిరాజ్, చిత్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతగానో దోహదపడతాయి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కొంపల్లి మేజర్ న్యూస్ : పర్యా వరణ సమతుల్యతకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఏ.పీ.హెచ్.బి కాలనీలోని జిహెచ్ఎంసీ పార్క్1 లో ఏ.పీ.హెచ్.బి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందించేందుకు ప్రతీ ఒక్కరూ చెట్లను నాటడమే కాదు, వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డీసీ నర్సింహా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘువీర్ రెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, సీఐ నరసింహ రాజు, ఏ.పీ.హెచ్.బి కాలనీ వాసులు ఎర్వ సాయికిరణ్ (బంటి), భాష, జగన్, రత్తయ్య, రమణయ్య, సుధాకర్ రావు, వెంకట్ రెడ్డి, ఓం ప్రకాష్, స్థానిక నాయకులు ఎర్వ శంకరయ్య, సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తారక రాణి, ఈశ్వరి, బాలు నేత, కొండ శ్రీను, గౌస్, అల్లావుద్దీన్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# 18 మంది పదవీ విరమణ పొందిన జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

## జిహెచ్ఎంసి పురోగతికి మీ సేవలు మరువలేనివి: అదనపు కమిషనర్ రఘు ప్రసాద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివని అదనపు కమిషనర్ (హెల్త్ , శానిటేషన్) రఘు ప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 18 మంది అధికారులు, ఉద్యోగులకు అదనపు కమిషనర్ (హెల్త్, శానిటేషన్) రఘు ప్రసాద్, అదనపు కమిషనర్ లు వేణు గోపాల్, గీతా రాధిక, సీపీఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, పిఆర్ఓ మామిండ్ల దశరథం లతో కలిసి శాలువా, పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (హెల్త్, శానిటేషన్) రఘు ప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు. **పదవీ విరమణ పొందిన వారి వివరాలు:** చీఫ్ ఇంజనీర్ (ఎస్.ఎన్.డి.పి) ఎం. కోటేశ్వరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేందర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి.రవీందర్, సూపరింటెండెంట్ బి.స్వామి, గేమ్స్ ఇన్ స్పెక్టర్ ఇంతైజ్ అహ్మద్, హెవి వెహికల్ డ్రైవర్ మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్ రాజ్, ఆఫీస్ సబార్డినేట్ డి.నర్సింగ్ రావు, ఛైన్ మెన్ ఎం.యాదయ్య, పి.హెచ్ వర్కర్ కె.ముత్తమ్మ, కామాటి జి.పెంటయ్య, కామాటన్ లు బాలమణి, యాదమ్మ, లక్ష్మీ భాయి, లక్ష్మమ్మ, మాలీ లు కె. ఎల్లయ్య, నర్సింహ్మా. కార్యక్రమంలో అడిషనల్ ఏ.ఎం.సి లు జీవన్ కుమార్, శారద, ఉన్నత శ్రేణి సహాయకులు రోహిత్ , సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హైదరాబాద్‌లో స్టీల్ మహాకుంభ్ రోడ్‌షో

## ఏ ఇండక్షన్ ఫర్నేస్ స్టీల్ రంగానికి మద్దతు బి.ఐ.ఎస్ ప్రమాణాలు భారత పరిస్థితులకు అనుగుణంగా మార్చాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సెప్టెంబర్‌లో ముంబయిలో జరగనున్న "స్టీల్ మహాకుంభ్ మేళా"కు పుర్రభావంగా నిర్వహించిన "స్టీల్ మహాకుంభ్ రోడ్‌షో" బుధవారం సాయంత్రం తాజ్ డెక్కన్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ ఐరన్ %డ% స్టీల్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ , ఏ.ఐ.ఐ. ఎఫ్. ఏ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, కీలక స్టేక్‌హోల్డర్లు పాల్గొన్నారు. ఏ.ఐ.ఐ. ఎఫ్. ఏ అధ్యక్షులు యోగేష్ మండ్హానీ మాట్లాడుతూ, భారతదేశ మౌలిక వసతుల అభివృద్ధిలో స్టీల్ కీలకమని, ముఖ్యంగా ఇండక్షన్ ఫర్నేస్ ఆధారిత రెండవ ప్రాధాన్యత స్టీల్ రంగం 65% వరకు స్టీల్ బార్ల ఉత్పత్తి చేస్తోందన్నారు. బి.ఐ.ఎస్ ముసాయిదా ప్రమా ణాలను తాత్కాలికంగా నిలిపివేశామని, భారత ప్రత్యేక వాతావరణానికి అనుగు ణంగా ప్రమాణాలు మారాలని సూచించారు. ఫిక్కీ అధ్యక్షుడు ఆర్. రవికు మార్, స్టీల్ రంగానికి ప్రభుత్వ మద్దతు అవసరమని పేర్కొన్నారు. బి.ఐ.ఎస్ డైరెక్టర్ పి.వి. శ్రీకాంత్, ముసాయిదా ప్రమాణాలపై తాజా వివరాలు వెల్లడించారు.

# కొంపల్లి మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు పంపిణీ



కొంపల్లి, మేజర్‌న్యూస్ః తెలంగాణ రైజింగ్ 2047 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే కార్మికులకు రక్షణ పరికరాలు, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయములో ప్రత్యేక అధికారి ఎ. చంద్రమోహన్ చేతుల మీదగా మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్స్, సబ్బులు, బూట్లు వంటి రక్షణ పరికరాలు పంపిణీ చేశారు. కార్మికులు విధులు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రక్షణ పరికరాలు, యూనిఫామ్ లు ధరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, డీఈఈ తిరుపతి, ఆర్ఐ రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ బి. జానీ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాఘవాచారి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు కాంగ్రెస్..ప్రజా చైతన్యం అభివృద్ధికి నాంది

## జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీగా తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర శ్రమదానంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుంచి ప్రారంభం కానున్న కాంగ్రెస్ పాదయాత్ర తెలంగాణలో కొత్త చైతన్యం కార్యక్రమంలో పాల్గొనేందుకు జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు, సభ్యులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకు కాంగ్రెస్ ప్రజాస్వామ్యంలో ప్రజలే పరమాధికారులు. వారి ఆశయాలు, అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం కాంగ్రెస్ రాజకీయ పార్టీ యొక్క ప్రధాన ధర్మం అని, ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ "ప్రజల వద్దకు కాంగ్రెస్" అనే నినాదంతో ముందుకు సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి హృదయాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ సంకల్పించిందని అన్నారు. ప్రజల సమస్యలు వినడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం, సామాజిక న్యాయం సాధించడం ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యం అని, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం ద్వారా వారి విశ్వాసాన్ని పొందడం, అభివృద్ధి పథకాలు వారికి అందుబాటులోకి తేవడం కాంగ్రెస్ ప్రాధాన్య కర్తవ్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణలో సీఎం సహాయనిధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాసంస్థల్లో సదుపాయాలు, రైతుల కోసం మద్దతు ధరలు వంటి పథకాలు రూపుదిద్దుకున్నాయి ప్రజల వద్దకు చేరడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజమైన ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తోందని, ప్రజలతో మమేకమై వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు, కాంగ్రెస్ ప్రతి ఇంటికి చేరి ప్రజలతో కలిసి ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి సమస్యలను విస్మరిస్తే యుద్ధమే

## నంగార భేరి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు దాస్ రాం నాయక్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 31: తండాల గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. లంబాడి హక్కుల పోరాట సమితి ( నంగరా భేరి) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం సామ్రాట్ కాంప్లెక్స్, శాంతి చక్ర హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, నంగార భేరి వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ నాయకులు భూక్యా మిట్టు నాయక్, జాటోత్ కిషన్ నాయక్, కాట్రావత్ మోహన్ నాయక్, కొర్ర శంకర్ నాయక్, మంగులాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో ఎస్టీ లంబాడి జనాభాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. తమ డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఆగష్టు 24 తేదీ ఛలో ఇందిరా పార్క్ వేదికగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో
జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు దాస్ రాం నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్, రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, జె. బాలు నాయక్ పాల్గొన్నారు .

# ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు

## బీజేపీ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు అని బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ పరి ధిలోని ద్వారకామయినగర్ కాలనీ ఫేస్ -2 లో నూత నంగా నిర్మించిన పోచమ్మ అమ్మవారి ఆల యాన్ని ఆయన దర్శించుకున్నారు. దేవాల యంలో నిర్వహించిన విగ్రహా ప్రతిష్టాపన ప్రత్యేక పూజకు హాజరై అమ్మవారి ఆశీస్సు లు తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గున్నాల చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఆలయాలు ప్రజలలో ఆధ్యాత్మికత భావన మరింత పెంపునకు దోహదం చేస్తాయన్నారు . వీటి పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహయ సహాయకారాలు అందజేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కుమారస్వామి, తోట నాగేశ్వర రావు, పెంటయ్య, చంద్రకాంత్, బాలాజీ, సంపత్, ఆలయ కమిటీ సభ్యులతో పాటు బీజేపీ మౌలాలి డివిజన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి : జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్

**లివర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**లిమౌలాలి డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సకాలంలో విధులకు హాజరవుతూ పరిసరాల పరిశుభ్ర త విషయంలో అధికారులు, తమ సిబ్బంది ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్ళాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్. రవికిరణ్ సూచించారు. జీహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ లో 'ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని' నిర్వహిం చారు. ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తా నుండి సాయినాథాపురం, గీతానగర్ కాలనీలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్ స్వయంగా పర్యవేక్షించారు. అధికారులను సమన్వయ పరుస్తూ పలు సూచనలు చేశారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానిం గ్, శానిటేషన్, ఎంటమాలజీ, పేదరిక నిర్మూ లన విభాగం అధికారులు ఈ విధంగా ప్రజల కు సేవలు అందించాలో సూచించారు. వర్షా కాలం రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చా లని ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించా రు. రోడ్డుపై నీరు నిలవరాదని, డ్రైనేజీలలో చెత్త, ప్లాస్టిక్ వేయరాదని దీని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు . రోడ్లపై పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేసిన అనధికారిక డ్రైబ్రిస్ డబ్బాలను తొలగించాలని ఆయన టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. వర్షా కాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, జీవిపిలో చెత్త ఉండ రాదని, చెత్త తొలిగింపులో నిర్లక్ష్యం చేయరా దని ఆయన పారిశుధ్య విభాగం అధికారు లు, సిబ్బందికి సూచించారు. వర్షాకాలం అయినందున మురికి కుంటలలో నీరు నిలిచిన ప్రాంతాలలో లార్వా దోమల వృద్ధి చెందుతాయని, నివారణకు మందు పిచికారి చేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం సమ యంలో ఇంటింటికి వెళ్లి ఫాగింగ్ చేయాల న్నారు. బహిరంగ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరించే ఆటో టిప్పర్ కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్తను తీసుకుని వెళ్లాలని ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని, స్పెషల్ శానిటేషన్ కార్యక్రమా లు ప్రతి వార్డుకు రెండు రోజుల చొప్పున నిర్వహించాలని సూచించారు. ఎప్పటిక ప్పుడు కాలనీలు,రోడ్లపై పేరుకు పోయిన చెత్తా చెదారాలు, మట్టి కుప్పలను తొలగిం చాలన్నారు. కార్యాలయ ముఖ్య అధికారు లు, సెక్షన్ హెడ్స్, తమ సిబ్బందితో అందరూ ఉదయం 5:30 గంటలకు విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్య వహించినచో చర్యలు తీసు కుంటానని ఆయన హెచ్చరించారు. వర్షా కాలంలో అధికారులు అందరూ అప్రమత్తం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, వర్క్ ఇన్స్పెక్టర్ నరేందర్, వైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల, పట్టణ పేదరిక నిర్మూలన విభాగం డిపిఓ మల్లికార్జున్, పుష్పా, హార్టి కల్చర్ అధికారిణి ఉమామహేశ్వరి, రవీంద ర్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసరావు, శాని టరీ సూపర్ వైజర్ చింత శ్రీనివాస్, ఎంటమా లజీ సూపర్ వైజర్ వనజ, చైన్ మెన్ అహ్మద్ , శానిటరీ జవాన్ లు అజయ్, యాదగిరి, భారతి, అంజమ్మ, కిష్టమ్మ, రవి, ఎస్ఎఫ్ఏలు, గీతానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఫలించిన పులిపాటి రాజేశ్ కుమార్ కృషి

**దూద్ బౌలి నుంచి టిఎస్ఆర్టిసి బస్ ట్రయల్ రన్**



చార్మినార్, మేజర్ న్యూస్: కరోనా సమయంలో నిలిచిపోయిన బస్ సౌకర్యాన్ని పునః ప్రారంభించాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బహదూర్పురా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ కృషి ఫలించింది. గురువారం నాడు దూద్ బౌలి లో టి ఎస్ ఆర్ టి సి కి చెందిన 8డీ/బీ బస్ ట్రయల్ రన్ నిర్వహించారు. సంవత్సరాల తర్వాత దూద్ బౌలి లో బస్ ని చూసి ప్రజలు చాల సంతోషించడం వ్యక్తం చేశారు. అయితే పార్థివాడ నుండి చందులాల్ బరాధరి వరకు ఆర్టీసీ బస్సు సజావుగా నడిచేందుకు రోడ్డుపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పులిపాటి రాజేశ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు.

# తెలంగాణ మెడికల్ కమిటీ బృందం ఆకస్మిక తనిఖీలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ మండల కేంద్రంలో గురువారం తెలంగాణ మెడికల్ కమిటీ బృందం నిర్వహించింది. ఈ తనిఖీల్లో పలువురు ఎంబిబిఎస్ అర్హత లేకున్నా డాక్టర్ గా ప్రకటించుకుని, బహుళ పడకల ఆసుపత్రులను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాయనికులపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మనసురాబాద్ డివిజన్‌లో సమస్యలపై కార్పొరేటర్ ఆరా

హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సమస్యలపై జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి జోనల్ కమిషనర్ తో కలిసి ఆరా తీశారు. గురువారం డివిజన్ పరిధిలోని సింధూర్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హై రేంజ్ అపార్ట్మెంట్స్ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానికులు పలుమార్లు విన్నపించిన సమస్యలను కార్పోరేటర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ సమస్యలను పరిశీలించి వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ పరిష్కారానికి కృషి చేశారు. మిగతా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ, అసోసియేషన్ హై రేంజ్ అపార్ట్మెంట్స్ అధ్యక్షుడు అనంతరాములు, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయ సారథి, భాస్కర్ రెడ్డి, హెచ్ఎంసి పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలి సారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరి ంచాలని విన్నవిం చారు. వారు సానుకూల ంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముం దుకు వెళ్తున్నామని తెలియ జేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వి విధ శుభకార్యాల వేడుకలు, బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# మౌలాలి దర్గాను సందర్శించిన అధికారులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : చారిత్రాత్మక మౌలాలి దర్గాను గురువారం మల్కాజిగిరి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు సందర్శిం చారు. మున్సిపల్ డిఈ మహేష్ కుమార్, ఏఈ మధురిమ స్థానిక ముస్లింలతో కలిసి మౌలాలి గుట్టపై భాగంలో నెలకొన్న సమస్య లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా పరిసరాలలో వివిధ అభివృద్ధి పనులకు చేపట్టడానికి రూ 10 లక్షల నిధులు మంజూరైనాయని చెప్పారు. ఈ నిధులతో డ్రైనేజీ, నల్లా పైపులైన్, కనె క్షన్లు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించ నున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, సాధిక్ , షౌకత్, షరీఫ్,చోటూ, అలీ హుస్సేన్, జకీర్ అలీ , అష్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వారికి ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 28 మంది పోలీసు అధికారులకు గురువారం ఘనంగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం పదవి విరమణ పొందిన వారిలో ఎస్.బి.లో విధులు నిర్వహిస్తున్న ఏ.సి.పి.వేంకటేశ్వర్‌రావు,నలుగురు ఎస్.ఐ.లు,21 మంది ఏ.ఎస్.ఐ.లు,ఇద్దరు హెచ్.సి.లు ఉన్నారు. వీరందరికి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తరపున జాయింట్ సి.పి.పరిమళ హోనా నూతన్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవి విరమణ పొందిన వారికి ఘనంగా సత్కరించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు,రిటైర్‌మెంట్ తర్వాత వారందరికి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని,మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆమె ఆకాంక్షించారు. పోలీసు శాఖలో వారికి అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని,పోలీసు శాఖకు వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.శ్రీనివాస్,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్‌రెడ్డితోపాటు సంఘం సభ్యులు, పదవి విరమణ పొందిన అధికార,సిబ్బంది కుటుంబీకులు పాల్గొన్నారు.

## సిఎం ప్రజావాణి చరిత్రాత్మక నిర్ణయం

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి**



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో సిఎం ప్రజావాణిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన జాతీయ కార్యదర్శి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావాణి ఇన్‌చార్జిగా తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్, నిగర్వి, నిరాడంబర జీవి నిస్వార్థ సేవా తత్పరుడు డాక్టర్ జి.చిన్నారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియమించడంతో ప్రజల నుండి స్వయంగా దరఖాస్తులు స్వీకరించడం, వెంటనే ఫోన్‌లలో మాట్లాడి పరిష్కరించే దిశగా చర్యలు డాక్టర చిన్నారెడ్డి చేపట్టడంతో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సామన్య మానవుడికి చేరుతుండడంతో డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి డాక్టర్ చిన్నారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాలి : కమ్మ సంఘాల సమైక్య డిమాండ్

**ఏ ఏం.పి సిఎం రమేష్ వ్యాఖ్యల నేపథ్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కమ్మ సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వచ్చిన ఆరోపణలపై ఆయన వెంటనే స్పందించాల్సిందిగా తెలంగాణ కమ్మ సంఘాల సమైక్య డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమైక్య సభ్యులు రవి శంకర్ రావు, సుబ్బారావు, ఉప్పలపాటి రాణి తదితరులు మాట్లాడారు. కమ్మ సామాజిక వర్గానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 లక్షల మందికి పైగా జనాభా ఉందని, వారు అన్ని రాజకీయ పార్టీల్లో తమ ప్రాతినిధ్యం కలిగి ఉన్నారని సభ్యులు వివరించారు. అయితే ఇటీవల ఎంపీ సిఎం రమేష్ చేసిన ప్రకటనలో తన వద్ద ఉన్న సిసిటీవీ ఆధారాల ప్రకారం కేటీఆర్ కమ్మవారిని అవమానించేలా వ్యాఖ్యానించారంటూ చేసిన ఆరోపణలను వారు ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై ఇప్పటికీ కేటీఆర్ స్పందించకపోవడం బాధాకరమని వారు అభిప్రాయపడ్డారు. "వెంటనే క్లారిటీ ఇవ్వకపోతే, కేటీఆర్ నిజంగానే ఆ వ్యాఖ్యలు చేసినట్టే మాకు నమ్మకం కలుగుతుంది" అని హెచ్చరించారు. గతంలో చంద్రబాబు నాయుడు అరెస్ట్ సందర్భంగా కూడా కేటీఆర్ తరహా వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు.
"సామాజిక వర్గాల గౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా ఊరుకోబోమని" సమైక్య సభ్యులు స్పష్టంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కంచర్ల గోపాలకృష్ణ, దిలీప్ చౌదరి తదితరులు కూడా పాల్గొన్నారు.

## భద్రాచలంలోని ప్రభుత్వ పాఠశాలకు సమీపంలోనున్న హెచ్.పి.గ్యాస్ గోదాంను తరలించాలంటూ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆదేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూలై నెల,14వ తేదిన భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల,నివాస ప్రాంతానికి అత్యంత సమీపంలో హెచ్.పి. గ్యాస్ గోదాంవల్ల స్థానికులకు,విద్యార్థులకు ముప్పు వాటిల్లే ముప్పు ఉందంటూ హెచ్.ఆర్.సి.కి స్థానికులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్‌కు, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలంటూ కమీషన్ ఆదేశించింది. గౌరవ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమీషన్ ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించి తగిన ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలు,నివాస ప్రాంతాలవద్ద ఏలాంటి ప్రమాదకరమైన గోడౌన్ల నిర్వహణ ప్రజలను జీవించే హక్కును ఉల్లంఘించడమేనని కమీషన్ పేర్కొంది. ఇలాంటి ప్రాంతాల్లో ప్రమాదకర పదార్థాల నిల్ల ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా వాటిల్లుతుందని కమీషన్ స్పష్టం చేసింది. రెండు నెలలలోపు సంబంధిత అధికారులద్వారా తగిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను గౌరవ కమీషన్ ఆదేశిస్తూ కేసును ముగించింది.

# అక్రమాలు నిజమే... చేసింది తామే...

- **సరోగసీ పేరుతో మోసాలకు పాల్పడిన సృష్టి**
- **సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని చెప్పాం**
- **డాక్టర్ నమ్రత రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు**
- **ఐదు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి**

సిటీబ్యూరో, జూలై 31:తాము అక్రమాలకు పాల్పడడంతో పాటు చాలావరకు తెలిసే తప్పులు చేశామని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత పోలీసులకు స్పష్టం చేశారు. సరోగసి చేయకపోయినా చేసినట్లు దంపతులను నమ్మించి మోసం చేశామన్నారు. రాజస్థాన్ దంపతులను కూడా సరోగసి చేయకపోయినా చేసినట్లు నమ్మించామని.. డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో విషయం బయటపడుతుందని తప్పించుకున్నామన్నారు. రాజస్థాన్ దంపతులే డీఎన్ఏ చేయించుకోవడంతో అసలు నిజయం బయటపడింది. డీఎన్ఏతో మా మోసం వెలుగులోకి వచ్చిందన్నారు. కొన్ని రోజులు సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని రాజస్థాన్ దంపతులకు చెప్పామని.. రాజస్థాన్ దంపతులనుంచి తప్పించుకునేందుకు సెల్ ఫోన్లు కాంటాక్ట్ ని పూర్తిగా బ్లాక్ చేశామని వివరించారు. రాజస్థాన్ దంపతుల నుంచి ఒత్తిడి రావడంతో అడ్వకేట్ అయిన తన కుమారున్ని రంగంలో దించినట్లు.. తన కుమారుడి ద్వారా దంపతులను బెదిరించినట్లు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు.

**గాంధీ వైద్యుడి సహకారంతో 'సృష్టి' ఆడుగులు.....**

సరోగసి పేరుతో సృష్టి ఇప్పటివరకు చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వస్తున్న వారిని సరోగసి వైపు మళ్ళించి డబ్బులు దోచుకున్నారు. రాజస్థాన్ దంపతులు డీఎన్ఏ పరీక్షలు అడుగుతారని డాక్టర్ నమ్రత ఊహించలేదు.. గాంధీ ఆస్పత్రి అనస్థీషియ్యాడాక్టర్ సదానందం పూర్తిస్థాయిలో సహకరించాడు.. డాక్టర్ సదానందం ఎప్పుడు పడితే అప్పుడు వచ్చి మత్తుమందు ఇచ్చేవాడు. సదానందం సహకారంతో డాక్టర్ నమ్రత సృష్టిని నడిపిస్తుంది. ఆంధ్రాలో " కొంతమంది ఏఎన్ఎమ్ టీచర్ల సహాయం సృష్టి తీసుకుంటుంది. గిరిజన ప్రాంతాల్లోని పిల్లల తీసుకొని రావడంలో ఏఎన్ఎం కార్యకర్తలే సూత్రధారుగా ఉన్నారు.. గర్భం దాల్చగానే వారిని కంట్రోల్లో పెట్టుకొని డెలివరీ తర్వాత పిల్లల్ని తీసుకొని వస్తున్నారు. ఎంత ఎక్కువ మంది పిల్లల్ని తీసుకువస్తే వాళ్లకు అన్ని బహుమానాలను డాక్టర్ నమ్రత అందించేది. నేటి నుంచి ఐదు రోజులపాటు కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం అని గోపాలపురం పోలీసులు పేర్కొంటున్నారు.

**సృష్టి ఫెర్టిలిటీ మోసాల్లో ప్రముఖ పాత్ర పోషించిన మేనేజర్ కల్యాణి..........**

సృష్టి ఫెర్టిలిటీ కేసులో నిందితురాలు కల్యాణి రిమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. సృష్టి ఫెర్టిలిటీ మోసాల్లో మేనేజర్ కల్యాణి కీ రోల్ పోషించినట్లు సమాచారం. వైజాగ్ లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లో 2012లో ఎఎన్ఎం నర్స్ గా చేరిన కల్యాణి సేవలను లి గుర్తించి, 2020లో వైజాగ్ బ్రాంచ్ కి మేనేజర్గా డాక్టర్ నమ్రతా అపాయింట్ చేసింది. ఆర్థిక ఇబ్బందులు కారణంగా, నమ్రత చేసే మోసాలకు సహకరించింది.. సృష్టి ఫెర్టిలిటీ లావాదేవీల వ్యవహారాలు మొత్తం కల్యాణి చూసుకున్నట్లు రిమాండ్ రిపోర్టులో తేలింది. దళారులు పంపించే స్కానింగ్ రిపోర్ట్ ను ఎడిటింగ్ చేసిన కల్యాణి.. వాటిని వాట్సాప్ లో పిల్లలు లేని తల్లిదండ్రులకు పంపించేది అని రిమాండ్ రిపోర్టులో పోలీసులు ప్రస్తావించారు. ఇక, హైదరాబాద్ కు చెందిన రాజస్థాన్ దంపతులు మొదటిగా కల్యాణినే కలిశారు. జూన్ 5వ తేదీన మగ బిడ్డకు జన్మించిన అస్సాం మహిళ.. ఆ శిశువును రాజస్థాన్ దంపతులకు కల్యాణి అప్పగించింది. వైజాగ్లో కల్యాణికి రాజస్థాన్ దంపతులు రూ. 2 లక్షలు చెల్లించారు. బాబుకు జాండిస్ ఉందని చెప్పి వైజాగ్ లోని లోటస్ హాస్పిటల్ లో జాయిన్ చేయాలని కల్యాణి చెప్పినట్లు సమాచారం. నిందితులకు బెయిల్ ఇస్తే సాక్షులను తప్పుదోవ పట్టిస్తూ, సాక్షాలు తారుమారు చేసే అవకాశం ఉందని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. నిందితులను కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు కోరారు. ఈ కేసులో 39 మంది సాక్షాలను రిపోర్టులో జోడించారు. సృష్టి బెస్ట్ ట్యూబ్ సెంటర్ సోదాల్లో 2.37 లక్షలు స్వాధీనం చేసుకున్నాం.. ఏ2 నిందితురాలు కళ్యాణి అచ్చయ్యమ్మను అదుపులోకి తీసుకొని విచారిస్తే సరోగసి మాసం విషయం ఒప్పుకుంది అన్నారు. కళ్యాణి అచ్చయ్యమ్మను ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చామని, పోలీసుల తనిఖీల్లో దొరికినా పేషెంట్స్ కు సంబంధించిన వందల కేసు షీట్స్, రికార్డ్స్ స్వాధీనం చేసుకున్నామని.. నవజాత శిశువులను కొంటున్నా బ్యాంకు ట్రాన్సక్షన్స్ ను పోలీసులు గుర్తించామని స్పష్టం చేశారు.

## నేడు కంటోన్మెంట్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**- లబ్ధిదారులకు అందజేయనున్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే శ్రీ గణేష్**

సిటీ బ్యూరో, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన రేషన్ కార్డుల పంఫిణీ శుక్రవారం కంటోన్మెంట్ లో లబ్ధిదారులకు అందజేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని బాలంరాయి లోని లీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్లలో ఒక్క నూతన రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే తెలంగాణ వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయాలని నిర్ణయించి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి ఆర్జీలను తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నూతన రేషన్ కార్డులను మంజూరు చేసింధిన్నారు. దీనిలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన కుటుంబాలకు మొదటి విడతలో మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ప్రకాశ్ లాల్ వర్ధంతి...

మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 31)ః భారతీయ యోగా సంస్థాన్ వ్యవస్థాపకులు దివంగత ప్రకాశ్‌లాల్ జి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని సంస్థ సభ్యులు సద్గురు ప్రసిడెంట్ మంజు అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రకాశ్ లాల్ చిత్రపటానికి పూల మాల వే సి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యోగా టీచర్ బి. సుగుణ మాట్లాడుతూ అల్కాపూర్ నేతాజి పార్కులో జీవించు జీవింపచేయు అనే నినాదంలో ప్రతి రోజు ఉచిత యోగ సాధన చేయిస్తామని అన్నారు. 4000 మందికి పైగా సాదక్స్‌తో బారతీయ యోగ సంస్థ ప్రస్తుతం సేవా భావంతో ఉచితంగా యోగా నేర్పించబడుతుందని అన్నారు. ప్రకాశ్ లాల్ జి ఆశయాలకు అనుగూనంగా ప్రతిరోజు నిస్వార్థ సేవతో పని చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో నూకరాజు, విజయ సింహ, మహజన్ తదితరులు పాల్గొన్నారు.